# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :148 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 08-08-2024 | పేజీలు:4 వెల: 2.00


## సీబీఐ చేతికి సివిల్స్ అభ్యర్థుల మృతి కేసు..!

న్యూఢిల్లీ, దేశ రాజధాని ఢిల్లీలోని ఓ కోచింగ్ సెంటర్‌లో ముగ్గురు సివిల్స్ అభ్యర్థులు పరీక్షించిన ఘటనపై సీబీఐ విచారణ జరిపింది. ప్రస్తుతం ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేస్తున్న ఈ కేసును సీబీఐ టేకప్ చేయాల్సిన సమాచారం. సీబీఐ వర్గాలు ఈ పరిశీలన వెల్లడిస్తున్నాయి.కాగా ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్ నగర్‌లో ఇటీవల విషాద ఘటన చోటు చేసుకుంది. రవూస్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లోకి భారీగా వరదనీరు చేరడంతో ముగ్గురు విద్యార్థులు నీట మునిగి మరణించారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఢిల్లీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్‌తో సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేశారు.నిందితులను తీస్ హజారీ కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఢిల్లీ పోలీసుల చేతిలో ఉన్న ఈ కేసును ఇప్పుడు సీబీఐకి అప్పగించినట్లు వార్తలు వస్తున్నాయి. కోచింగ్ సెంటర్ సెల్లార్‌లో వరద నీరు నిండి సివిల్స్‌కు సన్నద్ధమవుతున్న ఇద్దరు యువతులు, ఒక యువకుడు.

## బంగ్లాలో ఆగని హింసాకాండ...వేటాడి వెంటాడి చంపుతున్న హసీనా వ్యతిరేకులు



ఢాకా,ఆగస్ట్: బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండలో ఇప్పటికే వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా కోల్పోతు న్నారు. ఆందోళన కారులు హసీనా అనుచరులను, అక్కడి హిందువులను లక్ష్యంగా చేసుకుని ఊచకోతకు దిగుతున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం ఈ విషయంలో ప్రముఖ ఆధ్యాత్మకవేల్ల జగ్గీవాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ నేతలకు మృత్యుపాశమైంది. ఆ నేతలను ఆందోళనకారులు వెంటాడి, వేటాడి ఊచకోత కోశారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆ అవామీ లీగ్ నేతల మృతదేహాలు లభ్యమవుతుండటమే అందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బంగ్లాదేశ్ వ్యాప్తంగా 29 మంది మృతదేహాలను గుర్తించారు. అందులో 20 అవామీ లీగ్ నేతలవేనని మీడియా వెల్లడించింది. సాత్ఖిరా ప్రాంతంలో 10 మంది, కొమిల్లాలో 11 మంది దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. అశోక్తలాలో ఒక మూక మాజీ కౌన్సిలర్ ఎండీ షా ఆలం ఇంటికి నిప్పు పెట్టిందని ఒక ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. దాంట్లో ఐదుగురు టీనేజర్లతో పాటు మొత్తం ఆరుగురు సజీవ దహనమయ్యారు. నటోరె ప్రాంతంలో ఒక ఎంపీ ఇంటికి నిప్పుపెట్టారు. ఆ ఇంట్లోని పలు గదులు, బాల్కనీలు, పైభాగంలో తాజాగా మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆదివారం నుంచి తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయిన ఆందోళనకారులు అవామీ లీగ్‌తో సంబంధాలు ఉన్నవారిపై విరుచుకుపడ్డారు. వెంటాడి మరీ వారిని ఊచకోత కోశారు. సోమవారం కూడా ఈ హింసాకాండ కొనసాగింది. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారని తెలియగానే.. ఆమె మద్దతుదారులపై దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో యువ నటుడు శాంతో, దర్శకుడైన అతడి తండ్రిని అతికిరాతకంగా చంపేశారు. నిరసనకారులు వీరిని చుట్టుముట్టి కర్రలతో కొట్టి చంపినట్లు స్థానిక పోలీసులు ధ్రువీకరించారు. ఈ నటుడు గతంలో హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ బయోపిక్‌లో నటించడం గమనార్హం. ఢాకాలోని ప్రముఖ బంగ్లాదేశీ జానపద గాయకుడు రాహుల్ ఆనందో నివాసానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. నిరసనకారులు దాడి చేయగానే రాహుల్ కుటుంబం అక్కడినుంచి పారిపోవడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వారు రహస్య ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. జషోర్ జిల్లాలో అవామీలీగ్ నేతకు చెందిన హోటల్‌కు అల్లరిమూకలు నిప్పుపెట్టిన ఘటనలో 24 మంది సజీవ దహనమయ్యారు. మూడు వారాల ఆందోళనల్లో ఇప్పటివరకు ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 440కి చేరుకుంది. సోమవారం ఒక్కరోజే 109 మంది మృతి చెందారు. ఇదిలాఉంటే.. రాజకీయ సంక్షోభం తలెత్తిన బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వానికి మహమ్మద్ యూనస్ నేతృత్వం వహించనున్నారు. ఆయన నోబెల్ శాంతి పురస్కార గ్రహీత. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా వైదొలగాల్సి రావడంతో అధ్యక్షుడు మొహమ్మద్ షహబుద్దీన్ మంగళవారం ఉదయం పార్లమెంటును రద్దు చేశారు. తొలుత తాత్కాలిక పరిపాలన యంత్రాంగం ఏర్పాటుకు, తర్వాత కొత్తగా ఎన్నికలు నిర్వహించడానికి మార్గం సుగమం చేశారు. యూనస్‌ను సారథిగా నియమిస్తున్నట్లు మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఆయన ప్రకటన వెలువరించారు.

## కాంగ్రెస్,బీజేపీ పాలనలో చేనేత బతుకులు ఛిద్రమవుతున్నాయి..

హైదరాబాద్,నరాలను పోగులుగా చేసి.. తమ రక్తాన్ని రంగులుగా వేసి.. గుండెలను కండెలుగా మార్చి.. చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. పేగులను వస్త్రాలుగా అందించి.. మనిషికి నాగరికతను అద్దిన.. చేనేత కార్మికులకు జాతీయ.. చేనేత దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాలపాటు దగాపడ్డ చేనేతరంగానికి బీఆర్ఎస్ పదేళ్ల ప్రగతి ప్రస్థానం..దేశ చరిత్రలోనే ఓ స్వర్ణయుగం అని పేర్కొన్నారు.నేత కార్మికుల కష్టాలు తెలిసిన నాయకుడు.. మగ్గానికి మంచిరోజులు తెచ్చిన దర్శనికుడు.. వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టిన పాలకుడు.. మన కేసీఆర్ అని కేటీఆర్ అన్నారు. సమైక్యరాష్ట్రంలో ఆరేళ్ల బడ్జెట్ రూ.600 కోట్లు.. బీఆర్ఎస్ పాలనలో ఏడాదికి రూ.1200 కోట్లు ఇచ్చామని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే నేతలకు గుర్తింపు, గౌరవం దక్కిందని.. ఎన్నో విప్లవాత్మక పథకాలకు చిరునామా మన తెలంగాణ అని.తొలిసారిగా 50 శాతం సబ్సిడీతో చేనేత మిత్ర తీసుకొచ్చామని.. నేతన్నకు చేయూత పేరుతో దేశంలో ప్రత్యేక పొదుపు పథకం అని కేటీఆర్ తెలిపారు. నేతన్నకు బీమా పేరుతో 5 లక్షల రూపాయల ధీమా, 36 వేల మంది నేతన్నల కుటుంబాలకు కొండంత అండ అందించామని చెప్పారు. 10,150 మంది చేనేత కార్మికులకు రూ.లక్ష వరకు రూ.29 కోట్ల రుణాల మాఫీ, చేనేత కళాకారులకు ఆసరా పెన్షన్‌తో ఆపన్న హస్తం.. ఇలా పద్మశాలీల ఆత్మగౌరవం పెంచే చారిత్రక నిర్ణయాలున్నాయి.సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని గట్టెక్కించిన యజ్ఞం.. తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమమని కేటీఆర్ తెలిపారు. సిరిసిల్లలో అప్పరెల్ పార్క్ ఏర్పాటు.. ఓ సంకల్పమని తెలియజేసారు. వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్.. ఓ సంచలనమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేనేత రంగంలో చిరునవ్వులు చిందించాయని.. కానీ..



కాంగ్రెస్, బీజేపీ పాలనలో బతుకులు ఛిద్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్డీఏ హయాంలో.. తొలిసారిగా చేనేత వస్త్రాలపై జీఎస్టీ పన్ను విధించారని, ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు రద్దు చేశారు, ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు రద్దు చేయబడింది, ఆల్ ఇండియా పవర్‌లూమ్ బోర్డు రద్దు చేయబడింది, చేనేత కార్మికుల థ్రిఫ్ట్ పథకం రద్దు చేయబడింది, హౌస్ కం వర్క్ షెడ్ పథకాలు రద్దు చేయబడ్డాయి, మహాత్మాగాంధీ బునకర్ బీమా పథకాలు పథకం రద్దు చేయబడింది,యార్న్ పై సబ్సిడీ 40% నుంచి 15 తగ్గించారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ పాలనలో.. మళ్లీ చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతినిత్యం చేనేత కార్మికుల కుటుంబాల్లో మరణమృదంగం మోగుతుందని అన్నారు. ఇప్పటికైనా ఇరు ప్రభుత్వాలు తెరవాలని సూచించింది. సంక్షోభం నుంచి చేనేత రంగాన్ని గట్టెక్కించాలని. బీఆర్ఎస్ పాలనలో అమలైన పథకాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## కొత్త సిటీ లక్ష్యంగా సిఎం రేవంత్ ప్రచారం

హైదరాబాద్,ఆగస్ట్7: తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరో కొత్త నగరాన్ని నిర్మిస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి దాన్నే చూపించి పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వాని స్తున్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు, వివిధ పారిశ్రామికవేత్తల అవసరాలు, వారి సూచనలు, ప్రభుత్వ ఆలోచనలతో సరికొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఫ్యూచర్ సిటీని హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అత్యాధునిక హంగులతో కాలుష్యానికి, ట్రాఫిక్ సమస్యల్లేకుండా ఈ సిటీ నిర్మించ బోతున్నట్టు వారికి వివరిస్తున్నారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ముచ్చెర్లలో ఏర్పాటు చేయబోయే పోర్ట్ సిటీని ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడున్న మూడు సిటీల్లో భారీగా కాలుష్యం, ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నందున చాలా కంపెనీలు రావడానికి ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే నాల్గో సిటీని తెరపైకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలకు పరిచయం చేస్తున్నారు. అక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌తోపాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొంటున్నారు. మెడికల్, టూరిజం, స్పోర్ట్స్,సాఫ్ట్‌వేర్, ఫార్మా విభాగాలు అక్కడ ఎస్టాబ్లిష్ చేస్తామని వారికి హామీ ఇస్తున్నారు. న్యూయార్క్ లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో రేవంత్ రెడ్డి సమావేశ మయ్యారు. ఫార్మా, బయోటెక్, ఐటీ, టెక్నాలజీ, షిప్పింగ్, ఈవీ రంగాలకు చెందిన కంపెనీ ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వారికి కావాల్సిన ఎమినిటీస్ గురించి చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి ఎలాంటి సమస్య రాకుండా చూస్తామని, కంపెనీ విస్తరణ పక్రియను కూడా సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క హైదరాబాద్ కాకుండా తెలంగాణలోని చాలా జిల్లాలు పారిశ్రామిక ఎదుగుదలకు అవకాశాలు ఉన్నాయని వాటిని క్లస్టర్లుగా విభజించి ప్రగతిపథంలోకి తీసుకొస్తా మన్నారు



రేవంత్. అందుకే పారిశ్రామికవేత్తలంతా తెలంగాణ వస్తే కలిసికట్టుగా పని చేసి అన్నిరంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌లో నిలుపుదామని పిలుపునిచ్చారు. అనంతరం పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు ఒప్పందలపై సంతకాలు చేశాయి. అలాంటి వాటిలో బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ స్వచ్ఛ్ బయో ఒకటి. తెలంగాణ సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ప్లాంట్‌ను ఏర్పాటుకు ఓకే చెప్పింది. తొలి దశలో వెయ్యి కోట్ల పెట్టుబడిలో ఎ÷-లాంట్ నిర్మించనున్నారు. ఈ ప్లాంట్ నిర్మాణంతో 500 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభించ నున్నాయి. తెలంగాణలో ఆర్సీసియం కంపెనీ తొలిసారిగా విస్తరించేందుకు ఓకే చెప్పింది. ఈ కంపెనీ రాకతో 500 మందికి ఉద్యోగ అవకాశాలు దొరబోతున్నాయి. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ అనే సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను హైదారాబాద్‌లో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే 2024 మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని స్టార్ట్ చేసింది. ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ ఏఐకు సంబంధించిన ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్‌ను ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వచ్చే మూడేళ్లలో వెయ్యి మందికిపైగా ఉద్యోగులను నియమించుకోనుంది. ఆరు నెలల్లోనే కంపెనీ వర్క్స్ ప్రారంభం కానున్నాయి.

## వైసీపీ పార్టీకి భారీ షాక్...



కాకినాడ,ఆగస్ట్7: పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు వైసీపీ పార్టీకి భారీ షాక్ ఇచ్చారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వైసీపీలో తగిన ప్రాధాన్యత సరైన గుర్తింపు లేకపోవడం వల్లే పార్టీని వీడుతున్నట్లు దొరబాబు తెలిపారు. రాజకీయ స్వలాభం కోసం కాదని, పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఎలాంటి పదవులు ఆశించడం లేదని, ప్రజలకు మంచి జరగాలన్నదే తన కోరిక అని స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా ఆయన పార్టీ వీడుతున్నట్లు వార్తలు వచ్చాయి. కొంత మంది వాటిని కొట్టిపారేయగా మరికొంతమంది నిజమే అంటూ నియోజకవర్గంలో చర్చించుకున్నారు. అయితే తాజాగా పెండెం దొరబాబు ప్రకటనతో ఉత్కంఠకు తెరదించినట్లయ్యింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలోని ఏదో ఒక పార్టీలో తాను చేరుతానని మాజీ ఎమ్మెల్యే దొరబాబు స్పష్టం చేశారు. అన్నీ పార్టీల నుంచి ఆహ్వానాలు ఉన్నాయని, అనుచరులతో చర్చించిన తర్వాతే భవిష్యత్తు నిర్ణయం ప్రకటిస్తానని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలతో 25ఏళ్లుగా మమేకమై ఉన్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. తన వెంట ఇప్పటివరకూ నడిచిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవని చెప్పారు. పిఠాపురంలోనే ఉండి ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో తనకు ఎలాంటి ఇబ్బందులు లేవని వెల్లడించారు. ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి తర్వాత ముఖ్య నేతలు ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు పార్టీని వీడగా ఇప్పుడు ఆ లిస్టులో పెండెం దొరబాబు చేరారు. 2024ఎన్నికల్లో తనకు కాదని పిఠాపురం నియోజకవర్గం సీటు వంగా గీతకు ఇవ్వడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నారు. వంగా గీతపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ 70వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే పార్టీలో తనకు సరైన గుర్తింపు లేకపోవడంతోనే వైసీపీకి రాజీనామా చేసినట్లు దొరబాబు వెల్లడించారు. మరో వైసీపీ ముఖ్య నేత మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీలో ఆయన చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 2014లో టీడీపీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన శిద్దా రాఘవరావు మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు. తర్వాత 2019లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం వైసీపీలో చేరి 2024ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు ఆశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆయనకు మె?ండి చేయి చూపించడంతో ఇటీవల రాజీనామా చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరి, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య సైతం ఇటీవల వైసీపీకి గుడ్ బై చెప్పారు. 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన మద్దాలి గిరి వైసీపీకి మద్దతు తెలిపారు. 2014 ఎన్నికల్లో జగన్ ఆయనకు ఎమ్మెల్యే సీటు కేటాయించలేదు. మనస్తాపం చెంది పార్టీని వీడారు. పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య సైతం ఈ మధ్యనే ఫ్యాన్ పార్టీకి రాజీనామా చేశారు. రోశయ్య ఇటీవల గుంటూరు లోక్‌సభ స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు. కూటమి భారీ సీట్లు గెలుచుకోవడంతో ఆయన కూడా కూటమి వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది.

## ఆధారాలు ఉంటే నిరూపించండి..



అమరావతి,చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి తనకు వ్యతిరేకంగానే పనిచేశారని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. తనపై కుట్రలు ఉన్నాయి. మదనపల్లిలో రికార్డులు తగలబడితే తనపై నిందలు వేస్తున్నారని అన్నారు. చిత్తూరు మదనపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. ఈ కేసుకు తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఏ దర్యాప్తు సంస్థతోనైనా ఈ కేసును ప్రభుత్వం దర్యాప్తు చేయించుకోవచ్చని తెలిపింది.ఆధారాలు లేకుండా అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. ఆధారాలు ఉంటే నిరూపించాలని సవాలు విసిరారు. తన కుటుంబంపై అనవసరంగా రోపణలు అన్నారు. తమ ఆస్తులను ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరిచామని చెప్పారు. అయినప్పటికీ కేసులు వేసి వేధించే ప్రయత్నం కోరారు.టీడీపీ నాయకులు చేస్తున్న కుట్రలు రాష్ట్ర ప్రజలకు తెలుసు అని పెద్దిరెడ్డి అన్నారు. రికార్డులు కాలిపోయాయని ఏకంగా డీజీపీనే హెలికాప్టర్ వేసుకుని వచ్చారని.. ఇలాంటి పరిస్థితి ఎప్పుడు లేదని చెప్పారు. ఈ ఘటనకు రాజకీయ రంగు పులిమి.. అత్యుత్సాహంతో కుట్రలు లేవు. కేసులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఎన్నికల హామీలను నెరవేర్చలేకనే డైవర్షన్ పాలిటిక్స్ ఉన్నట్లు తెలుస్తోంది. సూపర్ సిక్స్ అంటేనే చంద్రబాబు భయపడాలని.. అందుకే ఖజానాలో డబ్బులు లేవని సాకులు వెతుక్కుంటున్నాయని ఎద్దేవా చేశారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తన క్యారెక్టర్ దెబ్బతీసేవిధంగా ఉందని అన్నారు. తాము ఉన్న సమయంలో ఎప్పుడూ వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకు అధికారం లేదని నిరూపించబడింది.

### స్కూలు బస్సు బోల్తా..విద్యార్థులకు తప్పిన ముప్పు

హైదరాబాద్,కాటేదాన్ టీఎన్జీవో స్ కాలనీ మణికంఠ హిల్స్ లో ఉన్న పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. విద్యార్థులను ఎక్కించుకోవడం కోసం బస్సును వంపుగా ఉన్న ప్రాంతంలో డ్రైవర్ నిలిపి ఉంచాడు. స్కూల్ అయిపోగానే రోజూలానే చిన్నారులు బస్సు ఎక్కారు. బస్సు వంపులోకి మెల్లిగా కదిలి ముందు నిలిపిన కారును, విద్యుత్ స్థంభాలను ఢీకొని పక్కకు ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. పెను ప్రమాదమే తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగింది. విద్యార్థులకు ఏం కాకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## సర్వే రాళ్లపై జగన్ బొమ్మ తొలగింపు...

అమరావతి: ఎపిలో భూముల సర్వే రాళ్లపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బొమ్మ, పేరు తొలగించేందుకు చంద్రబాబు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జగన్ బొమ్మలతో ఉన్న పాస్ పుస్తకాలు సైతం వెనక్కి తీసుకోవాలని క్యాబినెట్ సమావేశంలో తీర్మానించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరుగుతున్న సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినేట్ ఆమోద ముద్ర వేసింది.. బొమ్మల పిచ్చితో జగన్ రూ.700కోట్లు ఖర్చు చేశారని మంత్రులు చంద్రబాబుకు తెలిపారు. దీంతో జగన్ బొమ్మ, పేరు తొలగించడానికి క్యాబినెట్ ఓకే చెప్పింది.అలాగే రాజముద్ర ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మాజీ సీఎం బొమ్మలతో ఉన్న పాస్ పుస్తకాలను వెనక్కు తీసుకోవాలని తీర్మానించారు. భూముల రీ-సర్వేపై కెబినెట్‌లో రెవెన్యూ శాఖ నోట్ సమర్పించింది. రీ-సర్వే వల్ల తలెత్తిన వివాదాలపై కూడా చర్చ జరిగింది. వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల భూయజమానుల్లో ఆందోళన నెలకొందని మంత్రులు చెప్పారు. రీ-సర్వే ప్రక్రియను అబయెన్సులో పెట్టాలని క్యాబినెట్ నిర్ణయించింది.ఇక ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ర్యాటిఫికేషన్‌తోపాటు వాలంటీర్ల కొనసాగింపు, భూ అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులపైనా, వీటితో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు, సహకార సంఘాల్లో నిబంధనలపై సమావేశంలో చర్చ కొనసాగుతున్నది. ముగ్గురు పిల్లలుంటే పోటీకి అనర్హత నిబంధనపైనా , రామాయపట్నం పోర్టుతో పాటు ఎయిర్ పోర్టుల అభివృద్ధిపైనా మరికొద్ది సేపట్లో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. అన్న క్యాంటీన్లు సహా పలు సంక్షేమపథకాల అమలుతో పాటు 217 జీవో రద్దు, నూతన మద్యం పాలసీ, ప్రభుత్వం రంగ సంస్థలు, ఆయా శాఖల్లో జరిగిన అక్రమాలపై విచారణ వంటి అంశాలపైనా మంత్రులతో చంద్రబాబు చర్చిస్తున్నారు.. కాగా ఈ నెల



15వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటిన్ లో ప్రారంభించేందకు కేబినేట్ ఆమోద ముద్ర వేసింది.

### అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి పరిశుభ్రత బాధ్యత

హైదరాబాద్, రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల పరిశుభ్రత కోసం తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించింది. 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'కి స్కూళ్ల పరిశుభ్రత బాధ్యతలను అప్పగించింది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా గ్రాంటు మంజూరు చేసిన ప్రభుత్వం.. పాఠశాలల నిధులకు అదనంగా ఈ గ్రాంట్‌ను కేటాయించినట్లు తెలిపింది. పాఠశాలల్లో పరిశుభ్రత కొరవడిన నేపథ్యంలో పారిశుద్ధ్య పనుల కోసం ప్రభుత్వం ఈ గ్రాంట్‌ను మంజూరు చేసింది.ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు విడుదల చేశారు. దీని ప్రకారం.. 30మంది లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలకు రూ.3వేలు గ్రాంటుగా ఇవ్వనుంది. అలాగే, 31 నుంచి 100మంది విద్యార్థులున్న స్కూళ్లకు రూ.6వేలు, 101 నుంచి 250 మంది ఉంటే రూ.8వేలు, 251 నుంచి 500

**సంపాదకీయం**

**గురువారం 08-08-2024**

# బంగ్లా సంక్షోభం...

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనను షేక్ హసీనా వాజెద్ ఉక్కుపాదంతో అణచివేసేందుకు జరిపిన ప్రయత్నం బెడిసికొట్టింది. శాంతిభద్రతలు అదుపు తప్పిన దేశం సంక్షోభంలోకి కూరుకుపోవడంతో సైన్యం రంగప్రవేశం చేసి అల్టిమేటం ఇవ్వడంతో ప్రధాని పదవి నుంచి ఆమె వైదొలగడమే కాకుండా దేశం విడిచి వెళ్లిపోయారు. అరాచకం ప్రబలిన నేపథ్యంలో బంగ్లా సైన్యాధినేత వాకర్ ఉజ్జమాన్ దేశ పరిపాలనా పగ్గాలను తన చేతుల్లోకి తీసుకున్నారు. ఉద్యోగాల్లో కోటకు వ్యతిరేకంగా గత జూన్‌లో మొదలైన నిరసనలు క్రమంగా తారస్థాయికి చేరుకున్నాయి. ప్రభుత్వ ప్రతిస్పందన కూడా దారుణంగా ఉండటంతో దేశవ్యాప్తంగా హింసాత్మకంగా ప్రజ్వరిల్లింది. రాజధాని ఢాకా సహా పలు నగరాలు నిరసనజ్వాలలతో అట్టుడుకుతున్నాయి. అల్లర్లు, పోలీసు కాల్పుల్లో చాలామంది యువకులు ప్రాణాలు కోల్పోయారు. నిన్నటి ఆదివా రం ఒక్కరోజే 100 మందికి పైగా మరణించారు. గత నెల నుంచి ఇప్పటివరకు 300కు పైగా మరణాలు అందులో 32 మంది 18 ఏండ్లలోపు పిల్లలు. భద్రతా చర్యలలో మరో 25 వేలమంది గాయపడి చికిత్స పొందుతున్నారు. నర్సింగ్‌దీ జైలుపై ఆందోళనకారులు లు దాడిచేసి 500 మందిని విడిపించుకోవడం, రంగపూర్‌లోని పోలీ సు క్యాంపుపై 4 వేల మంది నిరసనకారులు దాడిచేయడం పరిస్థితి తీవ్రతను చూపుతోంది. ఆగస్టు 4న జరిగిన సహాయ నిరాకరణ ఆందోళన హింసాత్మకంగా పరిణమించింది. 1971 బంగ్లా విముక్తి యుద్ధం తర్వాత ఇంతటి స్థాయిలో హిం సాకండ ఎన్నడూ చెలరేగలేదంటున్నారు. ఆందోళనకారులతో మంత్రుల చర్చలు జరుపుతుంటే పాలక అవామీ లీగ్ కార్యకర్తలు దేశవ్యాప్తంగా దాడులకు దిగడం, భద్రతాదళాలు 11 వేలమందికి పైగా ఆందోళనకారులను అరెస్టు చేసి దేశాన్ని జైలుగా మార్చడమే ఈ ప్రజాగ్రహానికి కారణమని భావించాల్సి ఉంటుంది. హసీనా తండ్రి ముజిబ్ బహిరంగ విముక్తి పోరాటంలో పాల్గొన్న వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం కోటా ఉండేది. ఇతర కోటలూ అమల్లో ఉండేవి. ప్రజా వ్యతిరేకత కారణంగా హసీనా ప్రభుత్వం మొత్తం అన్ని రిజర్వేషన్లను 2018లో రద్దు చేసింది. ఇటీవల ఈ నిర్ణయాన్ని ఢాకా హైకోర్టు కొట్టేయడంతో మళ్లీ రిజర్వేషన్లు అమలుచేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. దీనితో కోట వ్యతిరేక ఆందోళన ఊపందుకున్నది. బంగ్లా విముక్తి రోజుల్లో పాకిస్థాన్ తరపున బంగ్లాదేశీయులపై అరాచకాలకు గురైన 'రజాకార్ల'తో కోటా పోరాటాన్ని వ్యతిరేకించిన ప్రధాని షేక్ హసీనా పోల్చడంపై కూడా ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమైంది. పైగా 2018, 2024 ఎన్నికల్లో ప్రతిపక్షాలను దిగ్బంధనానికి గురిచేసి షేక్ హసీనా విజయం సాధించారనే విమర్శలు వచ్చాయి. తాజా ఘటనల నేపథ్యంలో బంగ్లాదేశ్ మరోమారు సైనిక పాలన కిందకు వెళ్లడం విషాదకరం. దేశంలో శాంతిభద్రతలను పునరుద్ధరించడం అనేది సైనిక ప్రభుత్వం తక్షణ కర్తవ్యం కావాలి. సుదీర్ఘకాలం సైనిక పాలకుల కింద మగ్గిన చరిత్ర బంగ్లాదేశ్‌కు ఉంది. వాకర్ ఉజ్జమాన్ కూడా ఎర్షాద్, జియావుర్ రహమాన్ తరహాలో మరో సైనిక నియంతగా మారుతారా లేక ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతారా? అనేది వేచిచూడాలి.

# దసరా తర్వాతే మద్యం కొత్త పాలసీ..



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ కొత్త మద్యం పాలసీ అమల్లోకి రావడా నికి మరికొన్ని నెలలు సమయం పట్టనుంది. ప్రస్తుత మద్యం పాలసీ గడువు 2024 అక్టోబర్ వరకు ఉండటంతో న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా అప్పటి వరకు పాత విధానాన్నే కొనసాగించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లుగా మద్యం వ్యాపా రాన్ని నేరుగా ప్రభుత్వమే నిర్వహిస్తోంది. వైసీపీ హయంలో మద్యం విక్రయాల్లో అక్రమాలు జరిగాయని టీడీపీ ఆరోపిస్తోంది. మద్యం పాలసీలో అక్రమాల మాటటుంచితే గత ఐదేళ్లలో ప్రభుత్వం అమ్మిన బ్రాండ్లను మాత్రమే జనం కొనాల్సి వచ్చేది. ఊరుపేరు లేని బ్రాండ్లతో పాటు దేశంలో ఎక్కడా లేని మద్యం బ్రాండ్లు ఏపీలో మాత్రమే విక్రయించేవారు. నాసిరకం మద్యం, డిస్టిలరీల్లో తయారై నేరుగా దుకాణాలకు చేరిపోయే మద్యంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినా వైసీపీ ప్రభుత్వం వాటిని ఖాతరు చేయలేదు. సంపూర్ణ మద్య నిషేధం అంటూ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఐదేళ్లలో మద్యంపై వచ్చే ఆదాయాన్ని రెట్టింపు చేసింది. మద్యం ధరల్ని గణనీయంగా పెంచేసి విక్రయాలు జరిపారు. 2019మే నాటి ఉన్న ధరలతో పోలిస్తే 2024నాటికి అవి దాదాపు రెట్టింపు అయ్యాయి. తాము అధికారం లోకి వస్తే నాణ్యమైన మద్యం అందిస్తామని, ధరలు కూడా తగ్గిస్తామ ని, టీడీపీ, జనసేనలు ఎన్నికల ప్రచారంలో ప్రకటించాయి. ఏపీ మద్యం విక్రయాలపై విచారణ జరిపిస్తామని బీజేపీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఎన్డీఏ కూటమివ అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ధరలు తగ్గుతాయని, అన్ని పాపులర్ బ్రాండ్లు అందుబాటు లోకి వస్తాయని జనం భావించారు. ఎన్నికల సమయంలో వైసీపీ "జే " బ్రాండ్లను తొలగిస్తామని విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రస్తుత మద్యం పాలసీ గడువు అక్టోబర్ వరకు ఉండటంతో ఇదే పాలసీ మరో మూడు నెలలు కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన లిక్కర్ పాలసీని కొనసాగిస్తున్నారు. దీంతో గత ఐదేళ్లలో విక్రయాలు జరిపిన మద్యం బ్రాండ్లే ఇంకా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మకాలు చేస్తున్నారు. కొత్త మద్యం పాలసీ రూపకల్పనలో ఎక్సైజ్ శాఖ తలమునకలై ఉన్నట్టు తెలుస్తోం ది. కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్లు కన్నేశాయి. ఐదేళ్లుగా మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం చాలా వరకు ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రభుత్వం విక్రయించిన మద్యం నాణ్యత, ధరలపై ఎన్ని విమర్శలు ఉన్నా మద్యం ద్వారా లభించిన ఆదాయం మాత్రం గణనీయంగా పెరిగింది. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త లిక్కర్ పాలసీ ప్రవేవపెడుతుందనే వార్తల నేపథ్యంలో లిక్కర్ సిండికేట్లు జోరుగా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. మద్యం దుకాణాలను దక్కించుకోడానికి సిండికేట్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తు న్నాయి. ఐదేళ్లుగా ప్రభుత్వమే నేరుగా మద్యాన్ని విక్రయించడంతో ఆదాయాన్ని కోల్పోయిన వ్యాపారులు, రాజకీయ నాయకులు, డిస్టిలరీలు కుమ్మక్కై కొత్త పాలసీని ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఏపీలో మద్యం విక్రయాలను మించిన ఆదాయ మార్గం ప్రభుత్వానికి మరొకటి లేదు. ఏటా రూ.36వేల కోట్ల రుపాయల ఆదాయం ఖజానాకు లభిస్తోంది. ఇందులో నాలుగో వంతు ఉత్పా దక వ్యయంగా పోయినా దాదాపు రూ.27వేల కోట్ల రుపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంగా లభించేది. 2019కు ముందు మద్యం ద్వారా ప్రభుత్వానికి సమకూరిన ఆదాయంలో మద్యం దుకాణాలు కూడా భారీగానే లాభపడ్డాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ధరల్నివైసీపీ గణనీయంగా పెంచేసింది. 2019 ధరలకు రెండు రెట్లు ధరలు పెంచడంతో వినియోగదారులు ఇతర మార్గాలను అన్వేషించారు. పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా అక్రమ మద్యం రవాణా అయ్యేది. అక్రమ రవాణా నిరోధంతో పాటు నాటుసారా తయారీని అరికట్టడానికి సెబ్ పేరిట ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇవేమి ప్రభుత్వం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఫలితంగా మద్యం ధరల్ని కొంత తగ్గించారు. అయితే నాణ్యత విషయంలో తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ప్రభుత్వ మద్యం దుకాణాలు..: 2019కు ముందు మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో చాలా భాగం రాజకీయ నాయకుల జేబుల్లోకి వెళ్లిపోయేది. మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టడం ద్వారా రాష్ట్రానికి మేలు జరిగింది. గతంలో మద్యం తయారీ దారులు, విక్రయదారులు, లీజుదారులు, రాజకీయ నాయకులు సిండికేట్‌గా ఏర్పడి మద్యం దుకాణాలను తమ గుప్పెట్లో పెట్టుకునే వారు. 2019 నుంచి వీటికి అడ్డుకట్ట పడింది. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలో లాభనష్టాలు రెండూ ఉన్నాయి. ప్రభుత్వమే నేరుగా మద్యం విక్రయించే విధానం చాలా కాలం క్రితమే ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఉంది. ఢిల్లీలో ఇటీవల లిక్కర్ పాలసీ స్కామ్ రాకము ందు వరకు సమర్థవంతంగా ప్రభుత్వ దుకాణాల వ్యవస్థ నడిచేది. దీని వల్ల కల్తీ మద్యం, నాసిరకం విక్రయాలకు అవకాశం ఉండేది కాదు. ఏపీలో కూడా ఈ తరహా దుకాణాలను ప్రవేశపెట్టిన మరో పద్ధతిలో అక్రమాలు జరిగాయి. పూర్తిగా నగదుతోనే మద్యం విక్రయి ంచడం, కొన్ని బ్రాండ్లను మాత్రమే అనుమతించడం ద్వారా కావాల్సిన వారికి మాత్రమే మద్యం అమ్ముకునే అవకాశం కల్పించారు. కొత్త మద్యం పాలసీ రూపకల్పన నేపథ్యంలో లిక్కర్ సిండికేట్ల ఒత్తిళ్లకు తలొగ్గితే చంద్రబాబు ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉంది. మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోవడానికి కారణమయ్యారనే నిందను మోయాల్సి రావచ్చు. సాధారణంగా ఏ ఆహార ఉత్పత్తినైనా తయారీదారుడే స్వయంగా విక్రయించుకునే అవకాశం ఉంటుంది. కేవలం మద్యం తయారీకి మాత్రమే వారికి ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. విక్రయాలను మాత్రమే ప్రభుత్వమే నిర్వహిస్తుంది. డిస్టిలరీలు తయారు చేసిన మద్యాన్ని బేవరేజీస్ కార్పొరేషన్ ద్వారా దుకాణాలకు సరఫరా చేసేవారు. ఉత్పాదక వ్యయం కంటే 100 నుంచి 200శాతం అదనంగా పన్నులు వేసి బ్రాండ్లను బట్టి నాణ్యత ఆధారంగా మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. ఇందులో గరిష్టంగా 8శాతం వరకు దుకాణాలకు కమిషన్‌గా వెళ్లేది. గతంలో 2019 వరకు వేలం పాట ద్వారా నిర్దిష్ట కాలపరిమితికి దుకాణాలను కేటాయించేవారు. ఇందులో లిక్కర్ సిండికేట్లకు కాసుల వర్షం కురి సేది. ఐదేళ్లుగా ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా విక్రయాలు జరుగుతున్నాయి. 2018-19లో దాదాపు రూ.16వేల కోట్లుగా ఉన్న మద్యం ఆదాయం ఐదేళ్లలో రూ.36వేల కోట్లకు చేరింది. ఇందులో ఉత్పాదక వ్యయం, కమిషన్లు పోగా ప్రభుత్వానికి భారీగానే ఆదాయం సమకూరింది. అయితే డిస్టిలరీను గత ప్రభుత్వంలో పెద్దలు చేజిక్కించుకుని భారీగా లాభపడ్డారనే విమర్శలు ఉన్నాయి. మద్యం వ్యాపారాల్లో సుదీర్ఘ కాలంగా ఉన్న రాజకీయ నాయకులు కూడా ఒత్తిళ్లను తట్టుకోలేక వ్యాపారాల నుంచి పక్కకు తప్పుకున్నారని ప్రచారం జరిగింది. 2019 వరకు అందుబాటులో ఉన్న బ్రాండ్ల స్థానంలో రకరకాల కొత్త ఉత్పత్తులు అమ్మకాలకు వచ్చాయి. జనం తాము కోరుకున్న మద్యాన్ని కాకుండా ప్రభుత్వం విక్రయించిన దానిని మాత్రమే కొనే పరిస్థితి కల్పించారు. వైసీపీ ఓటమికి ఇదే ప్రధాన కారణమైంది. మద్యం ధరలు భారీగా పెరగడం, నాసిరకం బ్రాండ్లను విక్రయించడంతో ప్రజల్లో విస్తృత చర్చ జరిగిందిసా ధారణంగా ఏ ఉత్పత్తినైనా ఎంత ధరకు విక్రయించాలనేది తయారీదారుడే నిర్ణయిస్తాడు. మద్యం మాత్రం ఏ బ్రాండ్ ఎంతకు అమ్మాలనేది ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ నిర్ణయిస్తుంది. దీని చట్టబద్ధతపై కూడా సందేహాలున్నాయి. మద్యం నాణ్యతను, రసాయినిక ప్రమాణాలను నిర్ణయించే అధికారం మాత్రమే ప్రభుత్వ కమిటీలకు ఉండగా ధరలను కూడా వారే నిర్ణయించే పరిస్థితి చాలా కాలంగా ఉంది. మద్యం ఆదాయం ప్రభుత్వానికి వస్తుండటంతో దీనిని ప్రశ్నించిన వారు కూడా లేరు. మద్యం విక్రయాలను గతంలో మాదిరి దుకాణాలకు అప్పగిస్తే దాంట్లో భారీగా అక్రమాలు జరిగే అవకాశం ఉంటుంది. మద్యం దుకాణాలు-రాజకీయ నాయకులు- డిస్టిలరీలు కుమ్మక్కవుతాయి. దుకాణాలకు విక్రయాలతో వచ్చే 8శాతం కమిషన్‌లోనే షాపుల అద్దెలు, సిబ్బంది జీతాలు, ఎక్సైజ్ సిబ్బందికి మామూళ్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ కమిషన్ ఏ మాత్రం లాభదాయకం కాకపోయినా మద్యం సిండికేట్లు దుకాణాలు కావాలని ఒత్తిళ్లు పెంచడం వెనుక పెద్ద దందా ఉంటుంది. డిస్టిలరీలు బేవరేజీస్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సరఫరా చేసే మద్యంతో పాటు నేరుగా దుకాణాలకు సరఫరా చేస్తుంటాయి. మద్యాన్ని 20-30శాతం కల్తీ చేయడం ద్వారా లాభాలను పెంచుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రాంతాల వారీగా మద్యం దుకాణాలను దక్కించుకునే వారు బెల్టు షాపుల ద్వారా అమ్మకాలు పెంచుకుంటారు. ఇదంతా ఓ దోపిడీ చైన్‌గా మారుతుంది. మద్యం రిటైల్ వ్యాపారంలో ప్రభుత్వం ఉండటం వల్ల సిండికేట్ల దోపిడీకి అడ్డుకట్ట పడుతుంది. అదే సమయంలో అన్ని బ్రాండ్లను అందుబాటులో ఉంచితే ఏ బ్రాండ్‌ను కొనుగోలు చేయాలనే విచక్షణ వినియోగదారుడికి లభిస్తుంది. ఫలితంగా నాణ్యత విషయంలో కూడా కంపెనీలు రాజీపడకుండా ఉంటాయి. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా కొన్ని బ్రాండ్ల లభ్యతే అధికంగా ఉంటుంది. బ్రాండ్లను ఎంచుకునే స్వేచ్ఛ వినియోగదారుడికి ఉండదు. గతంలో పాపులర్ బ్రాండ్ల విక్రయాలు ఎక్కువగా జరిగేవి. ప్రభుత్వ మద్యం దుకాణాలతో ఈ సమస్య పరిష్కారం కాకపోగా దుకాణాల ముందు క్యూలైన్లలో పడిగాపులు పడే పరిస్థితి కల్పించారు. ప్రభుత్వానికి మద్యం నాణ్యతను నిర్ధారించడం, నాణ్యతా ప్రమాణాలను పాటించేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉంటుంది. అయా డిస్టిలరీలు ఇచ్చే ఇథనాల్ ఫార్ములా ఆధారంగా వాటికి అనుమతులు, ధరలను నిర్ణయిస్తుంటాయి. గత కొన్నేళ్లుగా కమిటీల పేరుతో లిక్కర్ డిస్టిలరీలను లొంగదీసుకోవడంపైనే ప్రభుత్వాలు దృష్టి సారించాయి. మద్యం తయారీ, నాణ్యత, కొత్త బ్రాండ్లకు అనుమతించే విషయంలో రాజకీయ నాయకుల ఒత్తిళ్లు పనిచేస్తున్నాయి. దీంతో డిస్టిలరీలు ప్రభుత్వ పెద్దలు పెట్టే కండిషన్లకు తలొగ్గుతున్నారు. అన్ని బ్రాండ్లను అనుమతించి, కోరుకున్న బ్రాండ్ ఎంచుకునే స్వేచ్ఛ మద్యం సేవించే వారికి ఇస్తే చాలా వరకు సమస్యలు తగ్గుతాయనే వా దన ఉంది. లిక్కర్ మార్ట్‌ల సంఖ్యను పెంచడం ద్వారా ప్రభుత్వ వ్యాపారాన్ని పెంచుకోవచ్చనే సూచనలు ఉన్నాయి. విక్రయాలకు డిజిటల్ చెల్లింపులు, గోడౌన్ల నుంచి తరలించే సమయంలో ట్రాకింగ్, సీసీ కెమెరాలఏర్పాటు ద్వారా సమర్థవంతంగా ప్రభుత్వం మద్యం దుకాణాలు నిర్వహించే అవకాశాలు ఉ న్నాయి.

# ముందస్తు హెచ్చరికలు పట్టించోలేదు

న్యూఢిల్లీ,వయనాడ్ లో కొండచరియలు విరిగిపడి జరిగిన భారీ ఉత్పాతం, ప్రాణనష్టంపై విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి. ముందస్తు హెచ్చరికలను కేరళ సర్కార్ పట్టించుకోలేదని కేంద్ర అమిత్‌షా ఇటీవల పార్లమెంటులో చేసిన ప్రకటనను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. ఈ క్రమంలోనే కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ సోమవారంనాడు మరో సంచలన ఆరోపణ చేశారు. వయనాడ్‌లో అక్రమ గనుల తవ్వకాలు, జనవాసాల వల్లే అపార ప్రాణనష్టం జరిగిందని తెలిపారు. అక్రమ జనావాసాలకు స్థానిక రాజకీయవేత్తల రక్షణ ఉ ందని, కనీసం టూరిజం పేరుతో సరైన జోన్లను కూడా వాళ్లు ఏర్పాటు చేయలేదని, ఈ ప్రాంతంలో భూకబ్జాలు జరిగాయని కేంద్ర మంత్రి ఆరోపించారు. ప్రమాదం జరిగిన ప్రాంతం 'హైలీ సెన్సిటివ్ ఏరియా' అని తెలిపారు. అటవీ శాఖ మాజీ డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్ సారథ్యంలో తాము ఇప్పటికే ఒక కమిటీ వేశామని, స్థానిక ప్రభుత్వ యంత్రాగం పరిరక్షణలో అక్కడి అక్రమ జనావాసాలున్నాయని, అక్రమ గనుల తవ్వకాలు జరుగుతున్నాయని భూపేందర్ యాదవ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. కాగా, వయనాడ్‌లో గత వారం కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో మరణించిన వారి సంఖ్య 222కు చేరింది. వీరిలో 99 మంది పురుషులు, 88 మంది మహిళలు, 37 మంది పిల్లలు ఉన్నారని సీఎంఓ తాజా గణాంకాలను వెల్లడించింది. వీరిలో 172 మృతదేహాలను బంధువులు గుర్తించారని, వివిధ ప్రాంతాల నుంచి 180 మృతదేహాల విడిభాగాలు లభ్యమయ్యాయని, 161 పోస్టుమార్టంలు పూర్తయ్యాయని తెలిపింది. వయనాడ్, కోజికోడ్, మలప్పురం జిల్లాల్లో 91 మంది చికిత్స పొందుతుండగా, 256 మందిని ఇప్పటికే ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి చేశారు. వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో సహా వివిధ వర్గాల నుంచి వస్తున్న డిమాండ్‌ను బీజేపీ తోసిపుచ్చింది. కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్ ప్రకారం జాతీయ విపత్తుగా ప్రకటించే అవకాశమే లేదని బీజేపీ తెలిపింది. దీనిపై యూపీఏ ప్రభుత్వ హయాం నుంచి విధానపరమైన నిర్ణయంలో ఎలాంటి మార్పు జరగలేదని తెలిపింది. ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించే ప్రొవిజన్ ఏదీ లేదని 2013 ఆగస్టు 6న అప్పటి హోం మంత్రి ముల్లపల్లి రామచంద్రన్ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పిన విషయాన్ని బీజేపీ సీనియర్ నేత వి.మురళీధరన్ ఫేస్‌బుక్ పేజ్‌లో పోస్ట్ చేశారు.

# సెప్టెంబర్‌లో కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు


న్యూఢిల్లీ,జమ్మూ కశ్మీర్‌లో సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా సాగేందుకు, ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఐదేళ్ల కిందట ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిందన్నారు. దాంతో జమ్మూ కశ్మీర్‌లో పాక్, గూఢచార సంస్థ, ఐఎస్‌ఐ కార్యకలాపాలు చాలా వరకు అరికట్టగలిగామని కేంద్రమంత్రి పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డిని బీజేపీ అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదో వార్షికోత్సవం సందర్భంగా జమ్మూలోని బానా సింగ్ స్టేడియంలో పార్టీ నిర్వహించిన 'ఏకాత్మ మహోత్సవ్' పాల్గొని, ఆయన ప్రసంగించారు. ఆయన ప్రసంగిస్తూ.. సెప్టెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఆర్టికల్ 370ని రద్దు చేసి, బీజేపీని పొడిగిస్తూ వచ్చిన మార్పులను చూసి ప్రజలు బీజేపీని పూర్తి మెజారిటీతో అధికారంలోకి తీసుకువస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇదిలా ఉండగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన సెప్టెంబర్ 30 గడువులోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తున్నది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహాలను సమీక్షించేందుకు ఈసీ బృందం ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకూ జమ్మూకశ్మీర్‌లో పర్యటించబోతున్నది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, ఎస్ఎస్ సంధు అక్కడ పర్యటించనున్నారు. మొదట రాజకీయ పార్టీలతో తొలుత కమిషన్ సమావేశం కానున్నది. సీఈవో, ఎస్పీఎన్‌వో, సెంట్రల్ ఫోర్సెస్ కోఆర్డినేటర్‌తోనూ సమీక్షించనున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీ, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో కమిషన్ సమావేశమై ఎన్నికల సహకాలపై సమీక్షించనున్నారు. ఈ నెల 10న జమ్మూలో పర్యటించి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో సమావేశమై.. ఆ తర్వాత మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే అవకాశం ఉన్నది.

ఎత్తిపోతల పథకాలు ఉపయోగించాలి

# కృష్ణ, గోదావరి నీటిని ప్రాజెక్టులలకు మళ్లించాలి

న్యూఢిల్లీ, తెలంగాణలో గత 8 నెలలుగా పరిపాలన పడకేసిందని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఆరోపించారు. ప్రతిపక్షంపై రాజకీయ విమర్శలు, దాడులు తప్ప మరేమీ లేదని విమర్శించారు. మరీ ముఖ్యంగా సాగునీటి రంగంలో ఘోరంగా విఫలమైందని ఆరోపణలు చేశారు. సోమవారం నాడు ఢిల్లీ వేదికగా జగదీశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... గత యాసంగి పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు అందించ లేకపోయిందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ పాలనలో యాసంగిలోనే భారీగా దిగుబడి వచ్చిందని తెలిపారు. గోదావరి, కృష్ణా నదుల నుంచి లక్షలాది టీఎంసీల నీరు వృథాగా సముద్రం పాలవుతోందని చెప్పారు. ఆ నీటిని కాలువల ద్వారా చెరువులు నింపే అవకాశం ఉందని కానీ ఈ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదని జగదీశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌కు నీళ్లు వస్తాయన్న సమాచారం తమకు ఉందని అన్నారు. ఆ నీటిని సద్వినియోగం చేసుకోవాలన్న సోయి ప్రభుత్వానికి లేదన్నారు. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో వర్షాభావం కారణంగా కరవు పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి అన్ని రిజర్వాయర్లు, చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా పాలేరు కూడా ఖాళీగా ఉందని.. ఆ రిజర్వాయర్ సహా దాని కింద ఉన్న చెరువులు నింపాల్సిన అవసరం ఉందని తెలిపారు. కృష్ణా నది నీటిని కిందికి వదిలి సముద్రం పాలు చేస్తున్నారని జగదీశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. కాళేశ్వరం మోటార్లతో నీటిని ఎత్తిపోసి సూర్యాపేట వరకు నీటిని తీసుకురావాలని కోరారు. ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు ఇవ్వవచ్చు అని కాంగ్రెస్ నేతలు అన్నారని మరి ఎస్సారెస్పీ నుంచి ఎందుకు సూర్యాపేటకు నీరు ఇవ్వడం లేదు? అని నిలదీశారు. సుందిళ్ల, అన్నారం బ్యారేజీలపై కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌ను బద్నాం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతులకు నీళ్లు ఇవ్వలేక నిందను, నెపాన్ని కాళేశ్వరంపైకి నెట్టేస్తున్నారని విమర్శించారు. సుందిళ్ల, అన్నారం ద్వారా ఎల్లంపల్లి నింపాలి. తద్వారా వరంగల్, సూర్యాపేటకు నీళ్లు ఇవ్వాలని జగదీశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చించామని అన్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని తీసుకొచ్చిన కాంగ్రెస్ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు.

# మాజీ మంత్రి గంగుల కమలాకర్ కనీస అవగాహన లేదు




పెద్దపల్లి : మాజీ మంత్రి గంగుల కమలాకర్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. హైదరాబాద్ లో అసెంబ్లీ సీఎల్ పీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక, మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం కట్టింది, కూలింది కూడా వాళ్ల హాయాంలోనేనని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాళేశ్వరం పోయి సెల్ఫీలు దిగి ఫోటోలకు ఫోజులి చ్చి వచ్చాడని, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీళ్లు నిలువ చేయొద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు చెప్పిన విషయం బీఆర్ఎస్ నేతలకు తెలియదా? అని ప్రశ్నించారు. లక్ష కోట్లు అడ్డంగా దోచి కట్టిన కాళేశ్వరం మూడేళ్లలోనే కూలిపోయిందని, కాంగ్రెస్ హయాం లో కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం, పులిచింతల, నిజాంసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టులు ఇప్పటి వరకు చెక్కు చెదరలేదన్నారు. ఇష్టారాజ్యంగా ప్రజాధనాన్ని దోచిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు. బావ, బామ్మర్ది ఢిల్లీలో బీజేపీ నేతల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారని, శ్రీరాంసాగర్‌లో ఇప్పటికే 40టీఎంసీలు నీళ్లు వచ్చాయని, మరో 35టీఎంసీల నీళ్లు వస్తే దిగువనున్న అన్ని ప్రాజెక్టులు నిండుతాయ న్నారు. మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల వల్ల మరో 2, 3రోజుల్లో గోదావరికి పెద్ద ఎత్తున వరద రాబోతుందని, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వారం, పదిరోజుల్లో పూర్తిగా నిండుతుందన్నారు. గతంలో కన్నెపల్లి నుంచి ఎత్తిపోసిన నీళ్లను మళ్లీ సముద్రంలోకి వదిలారని, ఇంజనీర్ల సూచనల మేరకే మా ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఉమ్మడి కరీంనగర్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, మల్లన్నసాగర్ కోసం మామ, అల్లుడు కరీంనగర్ పొట్టకొట్టారన్నారు. మూడేళ్లలో కాళేశ్వరం నుంచి 90టీఎంసీల నీళ్లు ఎత్తిపోసి, మళ్లీ 40టీఎంసీలు సముద్రంలోకి వదిలారన్నారు. కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లక్ష ఎకరాల ఆయకట్టు కూడా రాలేదని, పదేళ్ల పాటు రైతులను నమ్మించి మోసం చేశారన్నారు. గంగుల కమలాకర్ లాంటి వా ళ్ల చౌకబారు మాటలు బంద్ చేయాలని, రుణమాఫీపైన బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. పదేళ్ల కాలంలో ఎగ్గొట్టిన రుణమాఫీ కోసం బీఆర్ఎస్ భవన్‌లో హెల్ప్ లైన్లు పెట్టాలని, వడ్డీతో సహా ఇప్పుడు రైతులకు రుణమాఫీ జరుగుతోందన్నారు.

# వైసీపీని వీడిన విశాఖ కార్పోరేటర్లు

అమరావతి, ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పార్టీ ఒక్కో షాక్ తగులుతోంది. గత పాలనలో జరిగిన తప్పులు ఒక్కొటి వెలుగులోకి వస్తొన్నాయి. మరోవైపు వైసీపీకి శ్రేణులు, నేతలు షాక్ ఇస్తున్నారు. విశాఖపట్టణానికి చెందిన కార్పొరేటర్లు వైసీపీని వీడారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఐదుగురు కార్పొరేటర్లకు పవన్ కళ్యాణ్ కండు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. 'డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జనసేనలో చేరికలు ప్రారంభం అయ్యాయి. ఇన్నాళ్లు ప్రభుత్వ పనుల్లో బిజీగా ఉన్నాను. నాకు ఇష్టమైన విశాఖపట్టణం నుంచే జనసేనలోకి చేరికలు ప్రారంభం కావడం సంతోషంగా ఉంది. వైసీపీ నాకు వ్యక్తిగతంగా శత్రువు కాదు. ఇదే విషయం చాలాసార్లు చెప్పాను. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం. జనసేన పార్టీలో చేరిన వారందరికీ నా తరఫున ధన్యవాదాలు. మీ సేవలను పార్టీ గుర్తిస్తుంది. అందరం కలిసి పని చేద్దాం.. ప్రజలకు సేవ చేద్దాం. భవిష్యత్‌లో విశాఖపట్టణం కార్పొరేషన్‌లో కూటమి విజయకేతనం ఎగరవేయాలి అని' పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. 'విశాఖపట్టణంలో కాలుష్యం సమస్య చాలా ఎక్కువగా ఉంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నా శాఖలో ఉ ంది. సమస్యను నా దృష్టికి తీసుకు రండి. గతంలో వంశీకృష్ణ చెప్పిన ఇష్యూకి సంబంధించి కాలుష్యంపై ఆడిట్ చేయాల్సి ఉంది. విశాఖపట్టణంలో రియల్ ఎస్టేట్ అంశాలు, ఇతర సమస్యలు చాలానే ఉన్నాయి. ఆ సమస్యలు అన్నింటినీ పరిశీలించి బాధితులకు తగిన న్యాయం చేద్దాం. మీరంతా జనసేన పార్టీని నమ్మి, నాపై గౌరవంతో పార్టీలో చేరినందుకు హృదయ పూర్వకంగా స్వాగతం చెబుతున్నా' అని కార్పొరేటర్లతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

# జగన్ ఓ సామాన్య ఎమ్మెల్యే మాత్రమే

అమరావతి, మాజీ ముఖ్యమంత్రి, వైస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 139 మంది గన్‌మెన్లను అడుగుతున్నది భద్రత కోసం కాదని స్టేటస్, హంగు, ఆర్భాటం కోసమని పీసీసీ మీడియా కమిటీ చైర్మన్ డాక్టర్ ఎన్. తులసి రెడ్డి విమర్శించారు. జగన్ రెడ్డి 59 మంది గన్‌మెన్లు చాలదా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం తనకు 59 మంది గన్‌మెన్లను ప్రభుత్వం ఇచ్చిందని గుర్తుచేశారు.వారు చాలరని...139 మంది గన్‌మెన్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని జగన్ హైకోర్టులో పిటిషన్ వేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇది జగన్ పిరికితనానికి నిదర్శనమని ఆక్షేపించారు. అయినా ఏపీ ప్రభుత్వం 59 మందిని ఇవ్వడమే తప్పు అని తులసి రెడ్డి చెప్పారు. అందరు ఎమ్మెల్యేలు లాగా జగన్ కూడా ఒక ఎమ్మెల్యే మాత్రమే అని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఇద్దరు గన్‌మెన్ల భద్రతను మాత్రమే ప్రభుత్వం కల్పిస్తుందని వెల్లడించారు. అలాగే జగన్‌కు కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్టేటస్ కోసం గన్‌మెన్లను ఇవ్వడం సరికాదని అన్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదా కోసం జగన్ హైకోర్టులో పిటీషన్ వేయడం విడ్డూరంగా ఉందని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడి హోదా ఇవ్వాలంటే అసెంబ్లీలో ఎమ్మెల్యేల మొత్తం సంఖ్యలో 10 శాతం ఎమ్మెల్యేలు ఆ పార్టీకి ఉండాలనే నిబంధనలు చెబుతున్నాయని గుర్తుచేశారు. వైసీపీ ఎమ్మెల్యేల సంఖ్య 11 మాత్రమేనని.. అందుకే గన్‌మెన్లను ఇవ్వలేదని చెప్పారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, జైపాల్ రెడ్డి లాంటి వారు కేవలం ఎమ్మెల్యే హోదాలో రాణించ లేదా? అని నిలదీశారు. జగన్ చిన్న పిల్లల మాదిరిగా మారాం చేస్తున్నారని తులసిరెడ్డి విమర్శించారు.

# ఏ క్షణంలోనైనా దాడి!

వాషింగ్/టెహ్రాన్/టెల్‌అవివ్,ఇజ్రాయెల్-హమాస్ మధ్య గత పది నెలలుగా కొనసాగుతున్న యుద్ధం మరింత విస్తృతం కానున్నదనే అంచనాతో ఆగస్టులో పశ్చిమాసియాలో పరిస్థితి నివురు గప్పిన నిప్పులా ఉంది. గతవారం ఇజ్రాయెల్'దక్షిణంగా జరిపిన దాడుల్లో ఇరాన్‌లో హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియా, లెబనాన్‌లోని బీరుట్‌లో హెజ్‌బొల్లా టాప్ కమాండర్ ఫాద్ శుక్రు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్, హెజ్బొల్లా ప్రకటించిన నేపథ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఏ క్షణంలో ఎక్కడి నుంచి దాడులు జరుగుతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది.తాజా పరిస్థితులపై అమెరికా విదేశాంగ శాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ జీ7 దేశాల మంత్రులతో మాట్లాడినట్లు సోమవారం అమెరికా మీడియా ప్రదర్శన. ఇరాన్, హెజ్బొల్లా రానున్న 24 నుంచి 48 గంటల్లో ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా దాడి చేసే అవకాశం ఉంది. ఉద్రికత్తలను చల్లార్చేందుకు, దాడులను తగ్గించేందుకు ఇరాన్, హెజ్బొల్లాను ఒప్పించేలా అమెరికా ప్రయత్నం చేస్తున్నదని బ్లింకెన్ వారికి వివరించారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, అందరూ సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేస్తూ జీ7 దేశాల విదేశాంగ మంత్రులు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

ఇజ్రాయెల్‌ను తగిన విధంగా శిక్షిస్తాం: ఇరాన్

తాజా పరిణామాలు ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి నస్సీర్ కనాని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాంతీయ ఉద్రిక్తతలు రెచ్చగొట్టాలని తాము అనుకోవడం లేదని, అయితే తదుపరి అస్థిర పరిస్థితులను నియంత్రించేందుకు ఇజ్రాయెల్‌ను తగిన శిక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. తమ దేశ రాజధాని టెహ్రాన్‌లో హనియాను హత్య చేయడం అంతర్జాతీయ చట్ట ఉల్లంఘన అని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ జాతీయ భద్రత, సార్వభౌమాధికారాన్ని సంరక్షించుకునే హక్కు ఇరాన్‌కు ఉన్నదని అన్నారు.

మాకు అండగా నిలవాలి: ఇజ్రాయెల్

మరోవైపు ప్రస్తుత సమయంలో ఇజ్రాయెల్‌కు అండగా నిలవాలని ఆ దేశ రక్షణ శాఖ మంత్రి యోవ్ గాల్లంట్ తమ మిత్ర దేశాలను పేర్కొన్నారు. ఇరాన్, దాని మద్దతు గ్రూపుల నుంచి పొంచివున్న ముప్పుపై ఇటలీ రక్షణ శాఖ మంత్రితో మాట్లాడినట్టు గాల్లంట్ సోమవారం ఎక్స్‌లో పోస్టులో చేరింది.

ఉద్రిక్తతలతో పలు దేశాలు అప్రమత్తం

ఇజ్రాయెల్, లెబనాన్, పాలస్తీనాకు ప్రయాణాలు చేయొద్దని ఐర్లాండ్ ప్రధాన మంత్రి సిమన్ హారిస్ తమ దేశ పౌరులకు సూచించారు. లెబనాన్‌లోని తమ పౌరులు ఆ దేశాన్ని వీడాలని జపాన్ విదేశాంగ శాఖ కూడా హెచ్చరికలు చేసింది. ఇదేవిధంగా ఇప్పటికే పలు దేశాలు అడ్వైజరీ జారీచేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ నెల 7 వరకు తాము ఇరాన్, ఇరాక్ గగనతలను వినియోగించబోమని జర్మనీకి చెందిన లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్‌ని విడుదల చేసింది. పశ్చిమాసియాలో తక్షణ ఉద్రిక్తతలు తగ్గాల్సిన అవసరం ఉందని ఐరాస మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ తుర్క్.

అమెరికా అధ్యక్షుడు బైడెన్ సమీక్ష

పశ్చిమాసియాలో తాజా పరిస్థితులపై సమీక్షించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జాతీయ భద్రతా మండలితో సమావేశం కానున్నట్టు వైట్‌హైస్. జోర్డాన్ రాజు అబ్దుల్లాతోనూ ఆయన చర్చించనున్నట్టు అందించారు.

# మౌనాన్నే నమ్ముకున్న వైసీపీ లీడర్లు




విజయవాడ,: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రులు, మాజీ మంత్రులు, ఇతర సీనియర్ల బలగం కనీసం యాభై మంది వరకూ ఉంటారు. పార్టీ ఓడిపోక ముందు వీరు తరచూ మీడియా ముందుకు వచ్చి మాట్లాడేవారు. ఇప్పుడు ఒకరిద్దరు తప్ప ఎవరూ కనిపించం లేదు. జిల్లాల్లో కనీసం పార్టీ క్యాడర్ కూ కనిపించడం లేదని చెబుతున్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని పిలుపునిస్తున్నా చాలా మంది స్పందించడం లేదు. కొంత మంది తప్పనిసరిగా పార్టీ ఆఫీసుకు, కార్యక్రమాలకు వస్తున్నా నోరు తెరవడం లేదు. కొత్త ప్రభుత్వంపై అప్పుడే విమర్శలు ఎందుకని చాలా మంది అనుకుంటున్నారు. వైసీపీ ఓటమి చిన్నది కాదు. ముఖ్యంగా శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకూ సీనియర్ నేతలు అనే ట్యాగులున్న వారు కూడా వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. మరోసారి పార్టీకి భవిష్యత్ ఉందా లేదా అన్న స్థాయిలో ఫలితాలు వచ్చాయి. ఉత్తరాంధ్ర వైసీపీ లో కింగులుగా ఉన్న ధర్మాన, బొత్స వంటి వారు ఘోరంగా ఓడిపోయారు. వారే కాదు.. కంచుకోటల్లాం టి నియోజకవర్గాల్లో పరాజయం పాలయ్యారు. ఉత్తరాంధ్రలో కూటమి నేతలకు వచ్చిన మెజార్టీలు చూస్తే.. తమ ఐదేళ్ల పాలనపై ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో వైసీపీ ముఖ్యులకు అర్థమయిం ది. అందుకే వీలైనంత వరకూ సైలెన్స్ పాటించడం మంచిదని అనుకుంటున్నారు. ఇప్పటికిప్పుడు ఆవేశపడి ప్రయోజనం లేదని అనుకుంటున్నారు. వైసీపీ హయాంలో నోరున్న నేతలకు మంచి పలకుబడి ఉ ండేది. చాలా మంది ప్రెస్ మీట్లు పెట్టి దడదడలా డించేవారు. రోజా దగ్గర నుంచి కొడాలి నాని వరకూ ఓ పది మంది ఇలాంటి ప్రెస్ మీట్లకు ప్రసిద్ధి. ఇప్పుడు అడపాదడపా పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్ మాత్రమే ప్రెస్ మీట్ పెడుతు న్నారు. వినుకొండలో జరిగిన హత్యాయత్నం ఘటనపై గుంటూరుకు చెందిన నేతలెవరూ ప్రెస్ మీట్ పెట్టలేకపోయారు.. విశాఖలో ఉన్న గుడివాడ అమర్నాత్ ఆ బాధ్యత తీసుకోవాల్సి వచ్చింది. ఓడిపో యినప్పటి నుంచి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎవరికీ కనిపించలేదు. బడ్జెట్ పై శ్వేతపత్రం తర్వాత హఠాత్తుగా హైదరాబాద్ లో ప్రత్యక్షమైన ప్రెస్ మీట్ పెట్టారు. మిగిలిన నేతలు ఆ మాత్రం దర్శనం కూడా ఇవ్వకపోతూండటంతో వైసీపీ క్యాడర్ కూడా కంగారు పడుతోంది. వైసీపీ హయాంలో టీడీపీ నేతల్ని.. వ్యక్తిగత శత్రువులుగానే చూశారు. ఎక్కడ అవకాశం దొరికి అక్కడ కేసులు పెట్టి అరెస్టులు చేశారు. ఆస్తుల విధ్వంసం చేశారు. వారాంతాల్లో బుల్ డోజర్లతో విరుచుకుప డేవారు. ఇలాంటి పరిణామాలతో ఐదేళ్ల పాటు టీడీపీ నేతలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మాకు అధికారం అందితే మీ సంగతి చూస్తామంటూ టీడీపీ నేతలు ఎన్నో సార్లు హెచ్చరించారు. ఇప్పుడు వైసీపీ ఘోర పరాజయం పాలు కావడంతో... వారిని రెచ్చగొట్టడం ఎందుకన్న ఉద్దేశంలో ఎక్కువ మంది సీనియర్ నేతలు సైలెంట్ గా ఉన్నట్లుగా భావిస్తున్నారు. వీరిలో ఎంత మంది పార్టీలో ఉంటారో.. ఎంత మంది ఉండరో కూడా స్పష్టత ఉండటం లేదు. ఏ పార్టీలో చాన్స్ లేకపోయినప్పటికీ గుంటూరులో ఇప్పటికే ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు గుడ్ బై చెప్పారు. జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలి టీడీపీని మరింత రెచ్చగొట్టేలా ఉ ండటంతో.. అది ఆయన కన్నా పార్టీ నేతలకే ఎక్కువ ముప్పు వచ్చేలా ఉ ందన్న అభిప్రాయం వినిపిస్తోంది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇప్పటికే పీకల్లో సమస్యల్లో మునిగిపోయి ఉంటే.. ఆయన ఎప్పుడైె యాభై ఏళ్ల కిందట చంద్రబాబును కొట్టారని అదే కోపమని.. సరికొత్త రూమర్ ను ప్రచారంలోకి తీసుకు వచ్చారు. ఇది పెద్దిరెడ్డికి మరింత సమస్యగా మారనుంది. వైసీపీ ముఖ్యనేతలు ఇప్పటికిప్పుడు గతంలో తాము చేసిన వ్యవహారాలకు సంబంధించి తమను తాము కాపాడుకోవడమే కీలకమన్నట్లుగా ఉన్నారు. లఅందుకే ఎవరూ పెద్దగా నోరు తెరవడం లేదని.. ముందుకు రావడం లేదని అంటున్నారు.

# ఎపిని ఆర్థికంగా కేంద్రమే ఆదుకోవాలి

న్యూఢిల్లీ,ఆర్థిక కష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేయూత ఇచ్చి ఆదుకోవాలని తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయులు కోరారు. రాష్ట్ర ఆర్థిక దుస్థితిని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిందని.. ఈ ప్రతులను లోక్‌సభ, రాజ్యసభ సభ్యులందరికీ అందజేస్తామని చెప్పారు. ఆయన లోక్‌సభలో ప్రసంగిస్తూ.. ఏపీ ఆర్థిక కష్టాలతో కొట్టుమిట్టాడుతోందని.. ఆ కష్టాల నుంచి కేంద్రమే గట్టెక్కించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు, చేనేత కార్మికులను మరింతగా ఆదుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దేశంలో ఆక్వా ఎగుమతులు 70శాతం ఏపీ నుంచే జరుగుతున్నాయన్న ఆయన.. పీఎం మత్స్య సంపద యోజన కింద ఆక్వా రైతులను ప్రోత్సహించాలని కోరారు.

# ముగ్గురు తేజో మూర్తులు !తెలంగాణ విముక్తికి చేయూత

హైదరాబాద్,ఆగస్ట్ 6కు ఓ ప్రత్యేకత ఉంది. అనేక ప్రత్యేకతలే ఉన్నాయని చెప్పుకోవాలి. ఓ ముగ్గురు మహానుభావులను స్మరించుకునే రోజు. ముగ్గురికి తెలంగాణకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఈరోజే తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశకర్ జయంతి. ఆయనకు తెలంగాణ వ్యాప్తంగా నివాళి అర్పిస్తున్నారు. అలాగే ఉద్యమకవి గద్దర్ వర్ధంతి కూడా ఆగస్ట్ 6 కావడం గుర్తు చేసుకోవాలి. కేంద్రమాజీమంత్రి సుష్మాస్వరాజ్ కూడా ఆగస్ట్ 6ననే గతించారు. ఈ ముగ్గురూ విభిన్న కోణాల్లో ప్రముఖులుగా పేరొందారు. ముగ్గురికీ తెలంగాణతో అనుబంధం ఉంది. జీవితాంతం తెలంగాణ కోసం పరితపించిన వ్యక్తి స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్. దురదృష్టం ఏమంటే..ఆయన తెలంగాన ఏర్పాటుకు చూడకుండానే కన్నుమూశారు. ఆజన్మ బ్రహ్మచారిగా ఆయన తన జీవితాతం తెలంగాణ కోసం పరితపంచారు. అందుకోసం పోరాడారు. 1934 ఆగస్ట్ 6న ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలో జన్మించారు. తెలంగాణను ఎపిలో విలీనం చేయడాన్ని జీర్ణించుకోలేక..తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా జీవితాంతం పోరాడిన మహానుభావుడు. అందుకోసం పెళ్లి కూడా చేసుకోకుండా బ్రహ్మచారిగానే ఉండిపోయారు. ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం. ఇకపోతే తెలంగాణ ఏర్పాటుకు పూర్తి మద్దతు తెలిపిన బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్. తెలంగాణ బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చినప్పుడు బిజెపి పక్ష నేతగా పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చారు. బేషరతు మద్దతుతో తెలంగాణ ఆవిర్భావానికి అండగా నిలబడ్డారు. చిన్నమ్మగా తెలంగాణ ప్రజలకు సుపరిచితురాలు. ఆమె అండవల్లనే ఇవాళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రగా అవతరించడానికి కారనమయ్యారు. 2019 ఆగస్ట్ 6న ఆమె హఠాన్మరణం చెందారు. జీవితాంతం విలువల కోసం పోరాడిన మహిళగా భారతదేశ చరిత్రలో నిలిచి పోయారు. ఇక ప్రజాయుద్దనౌక గద్దర్ గతేడాది ఆగస్ట్ 6న ఆస్పత్రిలో కన్నుమూశారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. గద్దర్ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. తాడిత, పీడిత జనం కోసం జీవితాంతం కాలుకు గజ్జెకట్టిన మహానుభావుడాయన. గద్దర్ నిజంగానే ఓ యుద్దనౌక.. పీడిత ప్రజల చేతుల్లో ఆటంబాంబుగా పాటను పేల్చారు.పాటలతో..మాటలతో ప్రజల చేతిలో పాశుపతాస్త్రం గా మారారు. పాటలతో ప్రపంచంలో ఉద్యమాన్ని సృష్టించవచ్చని నిరూపించిన మహానుభావుడాయన. పాటతో తెలంగాణ ఉద్యమాన్ని ఉ ధ్రుతలూగించి...ఎందరో ఉద్యమ కారులకు ఊపిరిలూదారు. తెలంగాణ ఏర్పాటు వల్ల నష్టం లేదని.. ఈ ప్రాంత ప్రజల బాగుపడతారని భ్రమించి..కాళ్లకు గజ్జెకట్టి ఉద్యమించిన ఉద్యమ సూరీడు గద్దర్. తెలంగాణ వస్తే జీవితాలు బాగుపడతాయని భావించి..తరవాత మోసపోయామని.. దొరతల చేతుల్లోకి తెలంగాణ జారిపోయిందని బాధపడ్డ గద్దర్ మరో పోరాటం అవసరముందని పదేపదే చెబుతూ వచ్చారు. మరోమారు పోరాటం చేయాల్సిన అసవరం ఉ ందని గజ్జెకడతానని అంటూ ఉండేవారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎందరో పోరాయ యోధులు కనుమరుగుయ్యారు. వారిని తెమరుగు చేశారు. వారికి గౌరవం దక్కకుండా చేశారు. అందులో గద్దర్ కూడా ఉన్నారు. ఆయనను కనీసంగా కూడా గౌరవించుకోలేక పోయాం. పోరాటంలో చివరికంటూ రాజీపడకుండా సాగి..చివరకు తనకు తెలియకుండానే పోరాటంలో అలసి పోయాడీ ఉ ద్యమసూరీడు. మనతో ఉంటూనే.. మనకు అందనంత దూరంలో కానరాని లోకాలకు ఇంత తొందరగా వెళ్లి పోతారని ఎవ్వరూ నమ్మడం లేదు.పోరు తెలంగాణమా అంటూ ఉద్యమాన్ని ఉరకలెత్తించినవాడు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలాన్ని చూసినవాడు. ఆయన నమ్మిన సిద్దాంతం వేరు కావొచ్చు. నడిచిన బాట విభిన్నం కావొచ్చు.కాని ఆయన మానవతావాది. కుల, మత, లింగ వివక్షతలతో మనుషుల మధ్య లేచిన అడ్డుగోడలు కూలిపోవాలని కడదాకా కలలు గన్న భావుకుడు. ఆధ్యాత్మికత, దైవం పట్ల ఆయన అభిప్రాయాలేవైనా అందరినీ ఆయన అమితంగా ప్రేమించాడు. అందరూ



ఆయన్ని వెర్రిగా అభిమానించారు. విప్లకారుడే అయినా...ప్రజలంతా బాగుపడాలన్న సమవర్తి ఆయన. ఎవరిపట్లా ఆయనకు వ్యతిరేకత లేదు. ఎదుటి వారి అభిప్రాయాన్ని గౌరవించే సంస్కారం ఆయనది. ఎంతో చనువుగా, ఆప్యాయంగా తన సమయాన్ని ప్రతి ఒకరితో పంచుకునే స్వభావం ఆయనది. పేద దళిత కుటుంబంలో పుట్టి, ప్రజాగాయకుడై, గోచీ, గజ్జె కట్టుతో పాటను ఫిరంగిలా పేల్చి, పీడితజనుల కోసం నిరంతరం కొట్లాడిన ధీశాలి గద్దర్. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన పాట జాతి గుండెల్లో స్ఫూర్తి రగిలిస్తూనే వుంటుంది. 'అమ్మా తెలంగాణమా' అంటూ ఆకలి కేకల గానమా' అంటూ సాగిన పాటల తూటా అర్ధంతరంగా గతేడాది మూగ బోయింది. దగాపడిన బతుకుల పక్షాన నిలబడ్డ ఈ యుద్దనౌక తుదిపోరాటం చేయకుండానే ఆగిపోయింది. కష్టజీవుల కన్నీళ్ల విలువ ఏంటో తెలిసిన ఉద్యమ దీప్తి మన గద్దర్. శ్రామికుల స్వేదం లెక్కగట్టలేమని పసిగట్టి, గోచీ గొంగడి కట్టి, కర్రచేతబట్టి, కాలికి గజ్జెకట్టి నిరతంరం పోరాడిన యోధుడు ఆయన. తన ఆటాపాటలతో ప్రజల తలలో నాలుకలో..మావాడు గద్దర్ అనిపించుకుని ...మంచితనమనే మూటను పట్టుకుని పోయాడు. తూటాలను గుండెల్లో దాచుకుని కూడా గుండెనిబ్బరం కోల్పోకుండా పోరాడిన నిఖార్సయిన ఉద్యమ బిడ్డ మన గద్దర్. పాటను ప్రజల నోళ్లలో నిరంతరం నానేలా చేసిన గద్దర్ అనన్య సామాన్యుడు. అప్పటికప్పుడు ఆశువుగా పదాలల్లి, పాటలను ఈటెలుగా మార్చి విసిరిన ధీశాలి. కోట్లమంది గొంతుకై ఊరూరా ఉద్యమాన్ని ఉరక లెత్తించిన తొలితరం ప్రజా గాయకుడు గద్దర్. ప్రజల భాషను..ప్రజల మాటలను తన పాటలతో ఈటెలుగా మలచిన అరుదైన కవి గద్దర్. చిన్నిచిన్న పదాలే ఆయన పాటకు చరణాలు. అందుకే ప్రజల్లోకి పాటను చొచ్చుకుపోయేలా చేశారు. సాహిత్యంలో ఇదో కొత్త ఒరవిడికి శ్రీకారం చుట్టిన సందర్భం. సాహిత్య గమనాన్ని తనవైపు తిప్పుకున్న అరుదైన కవి ఆయన. తన జీవితకాలం ప్రజల కోసమే బతికిన ప్రజా గాయకుడు గద్దర్.. తన సహజసిద్ద పాటతో తూటాలను పేల్చి ముందుకు దూకారు. నక్సల్‌బరీ ఉద్యమంలోనూ గద్దర్‌ది విడదీయలేని బంధం. పీపుల్స్ వార్ ఉద్యమం ఉధృతంగా ముందుకు సాగి..దొరల గుండెల్లో గునపాలు దింపింది. నిజాం పాలనకు వ్యతిరేకంగా వచ్చిన మా భూమి సినిమాలో గద్దర్ బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లే పోతవు కొడుకో నైజాము సర్కరోడా' అనే పాటను గద్దర్ స్వయంగా పాడిన పాట దేశమంతా మార్మోగింది. గ్రామాల్లో జరుగుతున్న అన్యాయాలను, అకృత్యాలను ఎదురించడంతో పాటు ప్రజలను, ప్రత్యేకించి దళితులను మేల్కొలిపేందుకు వారిని చైతన్య పరచేందుకు జననాట్యమండలి వేదికగా చేసిన కృషి ప్రజల్లో చైతన్యదీప్తిని నింపింది. ప్రజా సమస్యలపై పోరాటం చేయడమేకాకుండా.. తనదైన పాటలతో అందరిని కదిలించిన గొప్ప ప్రజా గాయకుడు గద్దర్. గద్దర్ ప్రసంగాలు, పాటలు ప్రజలలో స్ఫూర్తి నింపాయి. అట్టడుగు వర్గాలకు గొంతుకై నిలిచారు. మీ పాటనై వస్తున్నానమ్మో..' అంటూ పాటకు మరణం లేదని, పోరాటమే పాట లక్ష్యమని గద్దర్ వర్ణించారు. 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగానమా' అనే పాట ఉద్యమంలో మరింత ఊపునిచ్చింది. తన గళంతోనే సమస్యలపై పోరాటాన్ని సాగించారు. ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర కాంక్షను,పోరాట పటిమను మేల్కొలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ పాటలేని కార్యక్రమం ఉండేది కాదు. అంతలా ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు.తెలంగాణ ఏర్పడ్డాక కూడా దగా పడ్డదని, దొరల చేతుల్లో బందీ అయ్యిందని ఆవేదన చెందుతూనే కన్నుమూశారు.

# ఎపిలో టెట్‌కు దరఖాస్తుల వెల్లువ

అమరావతి, ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఆగస్టు 3తో దరఖాస్తుల స్వీకరణకు గడువు ముగియగా.. 4,27,300 మంది దరఖాస్తు చేసుకున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. సెకండరీ గ్రేడ్ టీచర్ విభాగంలో పేపర్ 1-ఎకు 1,82,609మంది దరఖాస్తు చేసుకోగా.. సెకెండరీ గ్రేడ్‌టీచర్ (ప్రత్యేక విద్య) పేపర్ 1- బికు 2,662 మంది చొప్పున దరఖాస్తు చేసుకున్నారు. స్కూల్ అసిస్టెంట్ టీచర్ విభాగంలో పేపర్ 2-ఎ లాంగ్వేజెస్‌కు 64,036మంది, మ్యాథ్స్ అండ్ సైన్స్‌కు 1,04,788 మంది అప్లై చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇకపోతే, సోషల్ స్టడీస్‌కు సంబంధించి 70,767మంది, స్కూల్ అసిస్టెంట్ టీచర్ (ప్రత్యేక విద్య) పేపర్ 2- బి విభాగంలో 2,438మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గతంలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే (అక్టోబర్ 3 నుంచి 20 వరకు) టెట్ పరీక్షలు పరీక్షలు నిర్వహిస్తామని.. అభ్యర్థులంతా సన్నద్ధం కావాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఓ ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలో 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీకి సిద్ధమైన ఏపీ సర్కార్ మరోసారి టెట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులోభాగంగా జులై 2న టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన విద్యాశాఖ ఆగస్టు 3వరకు దరఖాస్తులు స్వీకరించింది. అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు టెట్, డీఎస్సీలకు సన్నద్ధమయ్యేందుకు మరింత గడువు ఇస్తూ టెట్ షెడ్యూల్‌లో గతంలో పలు మార్పులు చేసింది. పాత నోటిఫికేషన్ ప్రకారం ఆగస్టు 5 నుంచి 20వరకు టెట్ పరీక్షలు జరగాల్సి ఉండగా.. వాటిని అక్టోబర్ 3 నుంచి 20వరకు నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. డీఎస్సీలో టెట్‌కు 20శాతం వెయిటేజీ ఉండటంతో ఈ పరీక్షలో స్కోరు పెంచుకొనేందుకు పోటీపడుతున్నవారి సంఖ్య భారీగా ఉంది.

# జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం.. పచ్చదనం

ఆదిలాబాద్, జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమం ఘనంగా సాగింది. జిల్లా కేంద్రంలో కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్, కలెక్టర్ రాజర్షి షా, పుర అధ్యక్షుడు జోగు ప్రేమిందర్ ప్రారంభించారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డీఈఓ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలు సంరక్షించాలని వక్తలు పిలుపునిచ్చారు. డీఈఓ ప్రణీత, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్,కౌన్సిలర్లు, ఆరోగ్య, అంగన్ వాడీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. పచ్చదనం వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ శివాలయం ప్రాంగణంలో మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వర్షాకాలం నేపథ్యంలో మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, అందుకే ఇంటి పరిసరాలు, ఆలయ ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దోమ తెరలను వాడాలని సూచించారు. పూల కుండీల్లో, కూలర్లలో, టైర్లలో, కుండల్లో నీరు నిల్వ ఉంటే వాటిని వెంటనే తొలగించాలని వివరించారు. అనంతరం స్వచ్ఛదనం- పచ్చదనం కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు లెవెల్ అధికారి పన్నాలాల్, రిసోర్స్ పర్సన్ భవాని, ఆశ కార్యకర్తలు జ్యోతి, సురేఖ, ఆలయ కమిటీ సభ్యులు చంద్రకాంత్ టెంబెకర్, భూమయ్య, ఓం సెట్, కార్లవార్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. సోమవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి మనల్ని కాపాడుతాయని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామాలను శుభ్రంగా ఉ ంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో పీడీ సాయన్న, ఎంపీడీవో భాస్కర్ , విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండల కేంద్రంలో సోమవారం చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని భాజపా, భారాస నాయకులు అడ్డుకున్నారు. ప్రచార బ్యానర్ పై ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఫోటోలు లేవంటూ అధికారులను నిలదీశారు. బ్యానర్ లేకుండా కార్యక్రమాలు నిర్వహించాలని పట్టుబట్టడంతో, ఎంపీడీవో మోహన్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మి నాయకులను శాంతింపజేసి బ్యానర్ లేకుండానే కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అభివృద్ధి దిశగా అడుగులేస్తున్న అమరావతి

న్యూఢిల్లీ,ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి దిశగా అడుగులేస్తుందని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు వివరించారు. అమరావతిలో వేసిన రోడ్లను వైసీపీ నేతలు మాయం చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసిందని గుర్తుచేశారు. కేంద్ర సంస్థలకు సీఎం చంద్రబాబు స్థలం కేటాయించారని, ఇప్పుడు రాజధానిలో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే రఘురామ పేర్కొన్నారు. మంగళవారం నాడు రఘురామ తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఏపీలో ప్రభుత్వం మారింది, చంద్రబాబు నాయకత్వంలో ఆంధప్రదేశ్ అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 55 రోజులు అవుతుందని గుర్తుచేశారు. సమయం ఇవ్వకుండా వైసీపీ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. జగన్ ప్రభుత్వం ఎంత అప్పు చేసిందో ఇంకా తెలియడం లేదని.. దీనిపై ఓ స్పష్టత రావాల్సి ఉందని చెప్పారు. చంద్రబాబుకు ఏపీని అభివృద్ధి చేసే సామర్థ్యం ఉందని ఎమ్మెల్యే రఘురామ తెలిపారు. అమరావతిలో గజం ఇప్పుడు 40 వేలు ఉంది. ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం ఉంది. రాజధాని అమరావతి అని అందరికీ నమ్మకం కలిగింది. తెలంగాణలో రియల్ ఎస్టేట్ స్తబ్దత నెలకొంది. తెలంగాణలో రేట్లు 10 శాతం తగ్గాయి. దీనికి కారణం ఏపీలో చంద్రబాబు నాయుడు రావటం. చంద్రబాబు హయాంలో ఒక విజన్ ఉంది. గతంలో కొందరు కలెక్టర్లు వైసీపీకి ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించారు. ఐఏఎస్‌కు పూర్వవైభవం వచ్చేలా ఈ ప్రభుత్వం ఉంది. ఐఏఎస్‌లకు చంద్రబాబు గతంలో ఎక్కువ గౌరవం ఇచ్చే వారు. ఇప్పుడు ఎమ్మెల్యేలకు సమయం ఇస్తామని కూడా చెప్పారు. ఎమ్మెల్యేలను జగన్ గతంలో పట్టించుకోలేదు. అందుకే ఆయన11 సీట్లకే పరిమితం అయ్యారు. జగన్మోహన్ రెడ్డి నుంచి గతంలో అందరికీ ముప్పు ఉండేది. ఇప్పుడు జగన్‌కి ప్రజల నుంచి ఎలాంటి ముప్పు లేదని రఘురామ పేర్కొన్నారు. 900 వందల మంది సిబ్బందిని వేసుకుని జగన్ ఎక్కడికి వెళ్తాడు. జగన్‌ను ఎవరు ముట్టుకుంటారు...? పార్లమెంట్‌లో ప్రశ్నల సమయంలో ఎక్కువ సోది ఉండదు. పార్లమెంట్ ఏడాదికి పని దినాలు 90 రోజులు ఉంటాయి. గతంలో అసెంబ్లీ సగం రోజులు కూడా జరగలేదు. నియోజకవర్గంలో ఐదు రోజులు పాటు ఉంటూ, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాను. నియోజకవర్గంలో మంచినీటి సమస్యను పరిష్కారిస్తున్నా. స్కూల్స్ ఆధునీకరణ, హాస్టల్స్ , టాయిలెట్స్ నిర్మాణానికి ప్రజలంతా ముందుకు వస్తున్నారని రఘురామ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై తాను వేసిన కేసు బుధవారం విచారణకు వస్తుందని

# బంగ్లాదేశ్ సంక్షోభంలో పాకిస్థాన్,చైనా పాత్ర..!



న్యూఢిల్లీ,బంగ్లాదేశ్‌లో సంక్షోభం వెనుక పాకిస్థాన్, చైనా పాత్ర ఉందని బంగ్లాదేశ్ ఇంటెలిజెన్స్ అధికారులు గుర్తించారు. షేక్ హసీనాను గద్దె దించి, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బీఎన్‌పీ) అధికారంలోకి రావడానికి ఐఎస్‌ఐ సహకారంతో లండన్‌లో ప్రణాళిక రచించినట్లు చెబుతున్నారు. ఈ మేరకు బీఎన్‌పీ అధ్యక్షురాలు ఖలీదా జియా కుమారుడు తారిఖ్ రెహ్మాన్ ఐఎస్‌ఐ అధికారులు కలిసినట్లు ఆధారాలు ఉన్నాయని చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా బంగ్లాలో అల్లర్లను ప్రేరేపించేలా, షేక్ హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పాకిస్థాన్‌కు చెందిన అకౌంట్ల నుంచి పోస్టులు పెడుతున్నట్లు పేర్కొన్నారు. బంగ్లాలో ఆందోళనలను ప్రేరేపించడంలో ఐఎస్‌ఐ ద్వారా చైనా కూడా కీలక పాత్ర పోషించింది. ఆందోళనలో కీలకంగా వ్యవహరించిన జమాతే ఇస్లామీ బంగ్లాదేశ్‌కు చెందిన విద్యార్థి విభాగం ఇస్లామీ ఛత్ర శిబిర్(ఐసీఎస్) వెనుక ఐఎస్‌ఐ ఉందని అనుమానిస్తున్నారు. కాగా, షేక్ హసీనా భారత్ అనుకూల వ్యక్తిగా గుర్తింపు పొందగా, ఖలీదా జియా మాత్రం చైనా, పాక్‌కు అనుకూలంగా ఉంటారనే పేరుంది.

### హిందూ కవి పాటనే బంగ్లా నిరసనకారులకు స్ఫూర్తి

ఢాకా: బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలై, ప్రధానిని గద్దె దింపే వరకు కొనసాగుతున్న నిరసనలకు ఒక హిందూ కవి రాసిన పాట కూడా స్ఫూర్తి నింపింది. దేశవిభజనకు ముందు బెంగాల్ గొప్పతనాన్ని, ఆ ప్రాంత వైభవాన్ని వర్ణిస్తూ ప్రముఖ బెంగాలీ కవి ద్విజేంద్రలాల్(డీఎల్) రాయ్ 'ధన ధాన్య పుష్ప భారం' అనే పాటను రాశారు. జూలై 16 నుంచి బంగ్లాదేశ్‌లో మొదలైన ఆందోళనల్లో నిరసనకారులు ఈ పాటను ఆలపిస్తూ, వింటూ ఉన్నారు. కాగా, పశ్చిమ ప్రస్తుత బెంగాల్‌లోని కృష్ణానగర్‌లో 1863 జూలై 19న డీఎల్ రాయ్ జన్మించారు. ఆయన రచించిన పాటలను 'ద్విజేంద్రగీతి'గా పిలుస్తారు.

# విమర్శలను పట్టించుకోని బీఆర్ఎస్



హైదరాబాద్, మొన్నటి బడ్జెట్ కేటాయింపుల తరవాత బిజెపి నేతలు అభాసు పాలయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగినా అది పెద్దగా పేలలేదు. కేంద్రం నుంచి ఎలాంటి పనులు చేయించలేకపోతున్నారన్న విమర్శలను బిజెపి నేతలు ఎదుర్కొంటున్నారు. రహదారుల విస్తరణ కావచ్చు, జిఎస్టీ కావచ్చు.. నిధుల కేటాయింపు కావచ్చు..పలు అంశాలపై బిజెపి మౌనంగా ఉంటోంది. దీనిని కప్పి పుచ్చుకునేందుకు అడపాదడపా కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకు పడుతున్నారు. అయితే వాటిని కాంగ్రెస్ కూడా తిప్పికొడుతోంది. కేంద్రం నుంచి ఎలాంటి కేటాయింపులు లేకపోవడంపై అసెంబ్లీ తీర్మానం కూడా ఆమోదించింది. అయితే ఇందుకు భిన్నంగా ఇప్పుడు బిఆర్ఎస్ ఇంటాబయటా పోరాటాన్ని ఉధృతం చేస్తోంది. ఎమ్మెల్యేల చేరిక, రుణమాఫీ మొదలు ఆరు గ్యారెంటీలపై గట్టిగా పోరాటానికి దిగుతోంది. పోరాడితే పోయేదేమీ లేదన్న భావనలో బిఆర్ఎస్ ఉంది. అనేక అవినీతి అక్రమాల కేసుల, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కమిషన్ విచారణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు నానా తంటాలు పడుతోంది. అందుకే బిఆర్ఎస్ ఎదురుదాడిని ఎంచుకుంది. అసెంబ్లీలో అయినా బయట అయినా తెలంగాణలో అధికార పార్టీపై విరుచుకుపడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయం, సగం స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం, కేసీఆర్ ఫీల్డ్‌లోకి వచ్చేందుకు తటపటాయించడం, ఎమ్మెల్యేలు వరుసగా పార్టీ మారడం వంటి ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా బీఆర్ఎస్ .. కాంగ్రెస్ పై పోరాటంలో వెనక్కి తగ్గడంలేదు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎంత మంది చెబుతున్నా.. ఆ పార్టీ మాత్రం.. పూర్వ వైభవం సాధిస్తామన్న నమ్మకంతోనే ఉంది. క్యాడర్ కు ధైర్యం కల్పిస్తున్నారు. భవిష్యత్ తమదేనని బీఆర్ఎస్ పని అయిపోలేదని చాటేలా చేస్తున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై రకరకాల కారణాలతో బీఆర్ఎస్ విరుచుకుపడుతోంది. ఆరు గ్యారంటీల అమలు దగ్గర నుంచి రుణమాఫీ వరకూ... శాంతి భద్రతల నుంచి పెట్టుబడుల వరకూ ప్రతి విషయంలోనూ సందు దొరికితే ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నారు. కానీ తామే ప్రధాన ప్రతిపక్షమని..దానికి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు, సీట్లే సాక్ష్యమని వాదిస్తున్నారు. రోడ్డు ఎక్కి పోరాడిన సందర్భాలు కల్పించుకుంటున్నారు. పోరాటాల విషయంలో బీజేపీ వెనుకబడిపోవడం ఆ పార్టీ క్యాడర్ కూడా ఆశ్చర్యపోతోంది. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అని బీఆర్ఎస్ గురించి వమర్శలు మాత్రం చేస్తున్నారు. అయితే బీజేపీలో అంతర్గత పోరాటాల వల్ల.. పార్టీ ముఖ్య నేతల మధ్య సఖ్యత లేకపోవడం వల్లనే పార్టీ నిస్తేజంగా మారిందని అనే వారు ఎక్కువగా ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. వీకెండ్స్ లో తప్ప పార్టీ కార్యక్రమాలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఈటల రాజేందర్ చొరవ తీసుకుని బాధ్యత తీసుకుంటే చాలా మంది సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. మరో వైపు బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం లేదా, పొత్తులు ఖాయమన్న ప్రచారం కొంత కాలంగా జరుగుతోంది. అందులో ఎంత నిజముందో ఆ రెండు పార్టీల ముఖ్య నేతలకే తెలియాలి. కానీ ఆ ప్రచారం మాత్రం గట్టిగా సాగాలని వారు కోరుకుంటున్నారు. అందుకే విలీనం, పొత్తుల వార్తల్ని ఖండించడం లేదు. అసలు స్పందించడం లేదు. ఇలా ప్రచారం జరగడంతో బీజేపీ క్యాడర్ లో గందరగోళం ఏర్పడుతోంది. అలాంటి పరిస్థితే వస్తే.. ఎవరు ఎవరి మీద స్వారీ చేస్తారోనని కంగారు పడుతున్నారు.

# మహమ్మద్ యూనస్‌కు బంగ్లా పగ్గాలు..

ఢాకా,షేక్ హసీనా రాజీనామాతో బంగ్లాదేశ్‌లో మొదలైన రాజకీయ సంక్షోభం తాత్కాలికంగా కొలిక్కి వచ్చింది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా నోబెల్ అవార్డు గ్రహీత మహమ్మద్ యూనస్‌ను నియమిస్తూ దేశ అధ్యక్షుడు షహాబుద్దిన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం అర్ధరాత్రి అధ్యక్షుడి ప్రెస్ సెక్రటరీ ప్రకటన చేశారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉద్యమం నడిపిన 'స్టూడెంట్స్ అగైనెస్ట్ డిస్క్రిమినేషన్' ప్రతినిధులు మహమ్మద్ యూనస్ పేరును కొత్త ప్రభుత్వాధినేతగా ప్రతిపాదించారు. సైనిక పాలనను, సైనిక మద్దతు ఉండే ప్రభుత్వాన్ని, నియంత దేశంలో పాలనను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని 'స్టూడెంట్స్ అగైనెస్ట్ డిస్క్రిమినేషన్' జాతీయ సమన్వయకర్త నహీద్ ఇస్లాం మంగళవారం వీక్షించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రభుత్వం కాకుండా వేరే ప్రభుత్వ ఏర్పాటుకు అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు.

### యూనస్ వైపు విద్యార్థుల మొగ్గు

ఆర్థికవేత్త మహమ్మద్ యూనస్(84) సారథ్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసింది విద్యార్థి నేతలు మంగళవారం డిమాండ్ చేశారు. తాము యూనస్‌తో మాట్లాడామని, ప్రభుత్వాన్ని నడిపించేందుకు ఆయన అంగీకరించారని విద్యార్థి నేత నహీద్ ఇస్లాం ప్రకటించారు. ప్రస్తుతం యూనస్ విదేశాల్లో ఉన్నారు. యూనస్‌కు పాలన సైన్యాధ్యక్షుడు ఉజ్జమాన్ అంగీకరిస్తారా అనే అనుమానం మొదట తలెత్తింది. ఒకవేళ అంగీకరించకపోతే ప్రభుత్వ ఏర్పాటుపై విద్యార్థులు, సైన్యం మధ్య పేచీ మొదలవుతుందని అంతా అనుకున్నారు. అయితే, ఈ అవకాశం ఇవ్వకుండా మహమ్మద్ యూనస్‌నే తాత్కాలిక ప్రభుత్వాధినేతగా దేశాధ్యక్షుడు ఎంపిక చేశారు.

### బంగ్లా పార్లమెంటు రద్దు

బంగ్లాదేశ్ పార్లమెంటు(జాతీయ సంసద్)ను రద్దు చేస్తున్నట్లు ఆ దేశ అధ్యక్షుడు షాబుద్దిన్ మంగళవారం ప్రకటించారు. హసీనా రాజీనామా అనంతర పరిణామాలపై సోమవారం రాత్రి ఆయన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ అధినేతలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థి ఉద్యమ నేతలతో సమావేశమయ్యారు. తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు షహాబుద్దిన్ అనుమతి ఇచ్చారు. మళ్లీ ఎన్నికలు జరిపేందుకు వీలుగా పార్లమెంటును రద్దు చేస్తున్నట్లు చెప్పారు.

### భయం గుప్పిట బంగ్లా హిందువులు

షేక్ హసీనా రాజీనామా తర్వాత బంగ్లాదేశ్‌లో హిందువులను అల్లరిమూకలు లక్ష్యంగా చేసుకున్నారు. దేశవ్యాప్తంగా 27 జిల్లాల్లో సోమవారం హిందువుల ఇండ్లు, వ్యాపారాలపై మూకలు దాడికి పాల్పడి, లూటీ చేసినట్టు స్థానిక మీడియా ప్రసారాలు. అనేక హిందూ ఆలయాలపై దాడులు జరిగాయి. మెహెర్‌పూర్‌లోని ఇస్కాన్ ఆలయం, కాళీమాత ఆలయానికి దుండగులు నిప్పు పెట్టారు. ఇస్కాన్ ఆలయానికి నిప్పుపెట్టినప్పుడు అక్కడ ఉన్న ముగ్గురు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారని ఇస్కాన్ అధికార ప్రతినిధి యుధిష్టిర్ గోవిందదాస్ భక్తులు తెలిపారు. రంగ్‌పూర్ నగర కార్పొరేషన్‌లో కౌన్సిలర్‌గా ఉన్న హరధన్ రాయ్‌ను దుండగులు హత్య చేశారు. దేశంలో హిందువులకు చెందిన 54 ఆలయాలు, ఇండ్లు, ఆస్తులపై దాడులు జరిగాయని బంగ్లాదేశ్ హిందూ బుద్ధిస్ట్ క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ సంస్థ.

### బెంగాల్‌కు కోటి మంది హిందువులు: సువేందు అధికారి

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతుంటాయి, హసీనా రాజీనామాతో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ, జమాతే ఇస్లామీ బలపడే అవకాశం ఉండటంతో పెద్ద ఎత్తున హిందువులు భారత్‌కు శరణార్థులుగా వచ్చే అవకాశం ఉంది. బంగ్లాదేశ్‌లో పరిస్థితులు అదుపులోకి రాకపోతే కోటి మంది బంగ్లాదేశీ హిందువులు బెంగాల్‌కు వచ్చే అవకాశం ఉందని, వారికి ఆశ్రయం ఇచ్చేందుకు మానసికంగా సిద్ధంగా ఉండాలని బీజేపీ నేత, పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి పేర్కొన్నారు.



### ఆర్మీ చీఫ్‌పై ముందే భారత్ హెచ్చరిక

బంగ్లాదేశ్‌లో నిరసనకారులకు ఆర్మీ తెరవడానికి మద్దతు పలికిందన్న మాటలు వినిపిస్తున్నాయి. బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకార్–ఉజ్–జమాన్ వ్యవహారశైలి వివాదస్పదంగా మారింది. ఈ ఏడాది జూన్ 23న బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్‌గా ఆయన నియమితులయ్యారు. అయితే ఎంపికకు ముందే.. అతడి గురించి ప్రధాని షేక్ హసీనాను భారత్ హెచ్చరించినట్లు సమాచారం. అతడు చైనా అనుకూల వ్యక్తి. అతడితో జాగ్రత్తగా వ్యవహరించాలని భారత జాతీయ భద్రతా మండలికి చెందిన కొందరు హసీనాను అప్రమత్తం చేసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయినప్పటికీ హసీనా ప్రభుత్వం అతడి నియామకానికే మొగ్గుచూపింది.

### న్యూయార్క్‌లోని బంగ్లా రాయబార కార్యాలయంపై దాడి

న్యూయార్క్‌లోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయంపై కూడా కొందరు దాడికి పాల్పడ్డారు. ప్రవేశానికి చొచ్చుకుపోయి వస్తువులను ధ్వంసం చేశారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు. షేక్ హసీనా తండ్రి, బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రెహ్మాన్ చిత్రపటాన్ని తొలగించారు.

### 'పేదల బ్యాంకర్' మహమ్మద్ యూనస్

అమెరికాలోని వాండెర్‌బిల్ట్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ చేసిన మహమ్మద్ యూనస్(83) బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ యూనివర్సిటీలో అధ్యాపకుడిగా పని చేశారు. 1983లో ఆయన ప్రారంభించిన గ్రామీణ్ బ్యాంకు బంగ్లాదేశ్ ఆర్థిక ప్రస్థానంలో కీలక భూమిక పోషించింది. గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు రూ.2 వేల నుంచి ఈ బ్యాంకు రుణాలు ఇచ్చింది. వేలాది కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ బ్యాంకు ఉపయోగపడింది. దీంతో యూనస్‌కు 'పేదల బ్యాంకర్'గా పేరు దక్కింది. ఆయన ప్రారంభించిన గ్రామీణ బ్యాంకు తరహాలో దాదాపు 100 దేశాల్లో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ప్రారంభమయ్యాయి. 2006లో యూనస్‌కు నోబెల్ బహుమతి దక్కింది. 2007లో బంగ్లాదేశ్ రాజకీయ నేతలపై విమర్శలు గుప్పించిన యూనస్ సొంత పార్టీని స్థాపిస్తానని ప్రకటించిన తర్వాత వెనక్కుతగ్గారు. కాగా, ఆయనకు చెందిన గ్రామీణ్ టెలికం అనే కంపెనీలో కార్మిక సంక్షేమ నిధుల దుర్వినియోగం జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. దీంతో జనవరిలో ఆయనను అరెస్టు చేయగా బెయిల్‌పై బయటకు వచ్చారు.

### జైలు నుంచి విడుదలైన ఖలీదా

2018లో అవినీతి ఆరోపణలతో అరెస్టయి జైలు జీవితం గడుపుతున్న ఖలీదాను విడుదల చేయవలసిందిగా దేశ అధ్యక్షుడు షహాబుద్దిన్ ఆదేశాలు ఇచ్చారు. షేక్ హసీనా రాజీనామా చేసిన గంటల్లోనే షహాబుద్దిన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఖలీదా జైలు నుంచి విడుదలయ్యారు. బుధవారం ఖలీదా నిషేధం బీఎన్‌పీ ర్యాలీ నిర్వహించనుంది. బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహ్మాన్ సతీమణి అయిన ఖలీదా జియా 1991 – 96,2001 –06 వరకు రెండు పర్యా యాలు బంగ్లాదేశ్ ప్రధానిగా పని చేశారు. ఆ దేశ తొలి మహిళా ప్రధాని అయిన ప్రధాని ఖలీదా.. మాజీ షేక్ హసీనాతో సుదీర్ఘ రాజకీయ పోరాటం చేశారు.

# గోదాముల సంఖ్య పెరిగినా సమస్యలే



హైదరాబాద్, తెలంగాణ ఏర్పడ్డ తరవాత ప్రభుత్వం ఆయా జిల్లాల్లో పెద్ద ఎత్తున గోదాముల నిర్మాణాన్ని చేపట్టింది. గోదాముల సంఖ్యను భారీగా పెంచింది.అయినా పంట ఉత్పత్తులు పెరగడంతో గోదాములు మాత్రం ధాన్యంకు తగ్గట్లుగా సరిపోవడం లేదని తేలింది. ఇటీవల మిల్లర్లు కూడా ఇదే విషయంచెప్పారు. మిల్లుల్లో ధాన్యం మొలకెత్తుతున్న విషయాలను చూస్తున్నాం. ఇంతకాలం మభ్య పెడుతూ వచ్చిన పాలకుల తీరు తెలంగాణ ఏర్పడ్డ తరవాత తెలిసి పోయింది. గతేడాది, మొన్నీమధ్య ధాన్యం కొనుగోళ్లను గ్రామాల వారీగా చేపట్టిన తరవాత ఇంకా గోదాముల కొరత ఏర్పడుతోంది. పలు జిల్లాలో గోదాముల సౌకర్యం లేకపోవడం కారణంగా కందుల కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్యను పక్కన పెట్టి చూపడంతో ప్రైవేట్ వ్యాపారులు ఇదే అదనుగా రైతుల నుంచి తక్కువ ధరలకు కందులు కొనుగోళ్లు చేస్తున్నారు. జిల్లాలో పండే కంది పంటను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా కనీస జాగ్రత్తలు పాటించినట్లైతే ఇప్పుడు ఇటువంటి ఇబ్బందులు ఉండేవి కావని రైతు నాయకులు అంటున్నారు. అయితే గోదాముల సంఖ్య పెంచినా లెక్కకు మిక్కిలి పంటలు వస్తున్నాయని మార్క్‌ఫెడ్ అధికారులు అంటున్నారు. అయినా రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు. ఇక్కడి గోదాములు నిండిపోవడంతో రవాణా చేయడానికి అనుమతి ఇవ్వాలని మిల్లర్లు కోరుతున్నారు. గోదాములు నిండిపోవడంతో ఆరుబయటనే నిల్వ చేసుకోవాల్సి వచ్చింది. గోదాముల్లో నిల్వ చేయడంతో ఇక్కడ కొనుగోలు చేసిన పంటల నిల్వకు చోటు కరవైంది. కొనుగోలు చేసిన కందులను నిల్వ చేసుకునే విషయంలో అధికారులకు.. పాలకులకు ముందు చూపులేకుండా పోయింది. రవాణ ఖర్చులను దృష్టిలో పెట్టుకుని స్థానికంగా అందుబాటులో ఉన్న సీడబ్ల్యూసీ, ఎస్‌డబ్ల్యూసీ గోదాముల్లో నిల్వ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది.

# తండ్రి తెచ్చిన రిజర్వేషన్లు.. కూతుర్ని దేశం విడిచి పారిపోయేలా చేశాయి..

ఢాకా, ప్రస్తుతం ప్రపంచమంతా వినిపిస్తున్న పేరు బంగ్లాదేశ్.. ఇప్పుడు ఈ దేశం ఉద్రిక్త పరిస్థితులతో అట్టుడికిపోతోంది. ఆ దేశ ప్రధాని షేక్ హషీనాదేశం విడిచి వెళ్లిపోయారు. బంగ్లాదేశ్ ఇలా మారిపోవడానికి ప్రధాన కారణం రిజర్వేషన్లు. అసలు ఈ రిజర్వేషన్ల గోల ఏంటో తెలుసుకోవాలంటే 1947లో ఏం జరిగిందో తప్పకుండా తెలుసుకోవాలి. 1947లో ప్రస్తుతమున్న బంగ్లాదేశ్‌ను అప్పట్లో ఈస్ట్ పాకిస్థాన్, ఇప్పుడున్న పాకిస్థాన్‌ను వెస్ట్ పాకిస్థాన్ అనే వాళ్లు. ఈస్ట్ పాకిస్థాన్, వెస్ట్ పాకిస్థాన్‌ను కలిపి ఒక దేశంగా ప్రకటించారు బ్రిటిషర్స్. అయితే ఈ రెండు దేశాల మధ్య దూరం 2,204 కిలోమీటర్లు. మరి ప్రతి 50 కిలోమీటర్లకే ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, సంస్కృతి మారిపోతోంది. అంతేకాకుండా.. పరిపాలన రీత్యా కూడా అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. దీంతో 1971లో పాకిస్థాన్ నుంచి ఈస్ట్ పాకిస్థాన్ విడిపోయి బంగ్లాదేశ్‌అనే కొత్త దేశంగా అవతరించింది. 1947లో బ్రిటీష్ నుంచి స్వాతంత్ర్యం పొందిన 25 ఏండ్లకే పాకిస్థాన్ నుంచి స్వాతంత్ర్యం పొందడం అంటే మాటలు కాదు. అందుకే.. 1971 లిబరేషన్ వార్‌లో పాల్గొన్న సైనికుల వారసులకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్య, ఉపాధి అవకాశాల్లో 30 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు 1972లో అప్పటి ప్రధాని షేక్ ముజిబర్ రెహ్మాన్‌ఆదేశాలిచ్చారు. ఈయన ఎవరో కాదు.. నిన్నటి వరకు ప్రధానిగా ఉన్న షేక్ హాసినా తండ్రి.

### 56 శాతం రిజర్వేషన్లలో 30 శాతం కోటా లిబరేషన్ వార్‌లో పాల్గొన్న వారికే..

ఈ 30 శాతం రిజర్వేషన్లను ఫ్రీడమ్ ఫైటర్స్‌తో పాటు వారి కుమారులకు కూడా షేక్ ముజిబర్ రెహ్మాన్ కొనసాగించారు. తమ కుటుంబ భవిష్యత్‌ను ఫణంగా పెట్టి పోరాటం చేశారు కాబట్టి కుమారులకు రిజర్వేషన్లు కల్పించడంలో తప్పులేదని నాడు భావించారు. కానీ మూడో తరమైన మనువళ్లకు కూడా రిజర్వేషన్లు కొనసాగించడాన్ని బంగ్లాదేశ్ యువత తప్పుబట్టింది. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో 56 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. కేవలం 44 శాతం మాత్రమే ఓపెన్ కేటగిరీ. ఈ 56 శాతం రిజర్వేషన్లలో 30 శాతం కోటా లిబరేషన్ వార్‌లో పాల్గొన్న వారికే వర్తిస్తుంది. 30 శాతం రిజర్వేషన్లు ఫ్రీడమ్ కోటా కింద పరిగణించడంతో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో తీవ్రంగా నష్టపోతున్నామని గతంలో కూడా బంగ్లాదేశ్ యువత ఉద్యమాన్ని లేవనెత్తారు.

### 2018లో అన్ని రకాల రిజర్వేషన్లను రద్దు..

అయితే 2018 అక్టోబర్‌లో చదువుకున్న యువత నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తడంతో.. షేక్ హసీనా ప్రభుత్వం ఉద్యోగ అవకాశాల్లో కల్పిస్తున్న అన్ని రకాల రిజర్వేషన్లను రద్దు చేసింది. కేవలం మెరిట్ బేసిస్ మీదనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని షేక్ హసినా ఆదేశించారు. దీంతో ఆందోళనకారులు వెనక్కి తగ్గారు. ఈ నిర్ణయంతో 2024లో జరిగిన ఎన్నికల్లో షేక్ హాసీనా మళ్లీ ఘన విజయం అందుకున్నారు.



2024 జూన్‌లో హైకోర్టు సంచలన తీర్పు

అయితే రిజర్వేషన్లు రద్దు చేయడం అనేది రాజ్యాంగానికి విరుద్ధమని కొందరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. విద్య ఉద్యోగ అవకాశాల్లో 56 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరించాలని 2024 జూన్‌లో హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు ఆదేశాలను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. తాజా విచారణ అనంతరం హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 93 శాతం ఉద్యోగాలను మెరిట్ ఆధారంగా ఇవ్వాలని, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలకు 5 శాతం, మైనార్టీలకు 1 శాతం, వికలాంగులు, థర్డ్ జెండర్ లకు 1 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పింది.

### సుప్రీం కోర్టు తీర్పుతో బంగ్లాదేశ్‌లో మళ్లీ యువత ఆందోళనల బాట

సుప్రీం కోర్టు తీర్పుతో బంగ్లాదేశ్‌లో మళ్లీ యువత ఆందోళనల బాట పట్టింది. రోడ్లపైకి వచ్చారు. దేశమంతటా నిరసనలు తగ్గకపోగా మరింత తీవ్రమయ్యాయి. యువత ఆందోళనలపై బంగ్లాదేశ్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఈ క్రమంలో 300 మందికి పైగా యువత మరణించారు. దీంతో నాన్న తెచ్చిన రిజర్వేషన్లు ఒక వైపు, యువత ఆందోళనలతో మరో వైపు షేక్ హాసీనా తీవ్రంగా నలిగిపోయారు. చివరకు తండ్రి తెచ్చిన రిజర్వేషన్లు.. కూతుర్ని దేశం విడిచి పారిపోయేలా చేశాయి. తన 15ఏళ్ల సుదీర్ఘ పదవీకాలానికి తెరదించి, సైనిక విమానంలో దేశం విడిచి వెళ్లారు షేక్ హాసినా.

## ఎమ్మెల్సీ భరత్‌పై కేసు నమోదు

గుంటూరు,వైకాపా ఎమ్మెల్సీ భరత్‌పై కేసు నమోదైంది. తిరుమలలో తోమాల సేవ పేరిట సిఫారసు లేఖ విక్రయించినట్లు గుంటూరులోని అరండల్‌పేట పోలీసులకు ఫిర్యాదు అందింది. సిఫారసు లేఖల అమ్మకంపై తెదేపా నేత చిట్టిబాబు ఫిర్యాదు చేశారు. గుంటూరు వాసుల నుంచి రూ.3లక్షలు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. దీంతో ఎమ్మెల్సీ భరత్‌తో పాటు ఆయన పీఆర్వో మల్లికార్జునపైనా కేసు నమోదైంది. శాసనసభ ఎన్నికల్లో కుప్పం నుంచి సీఎం చంద్రబాబుపై భరత్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

# రేషన్ బియ్యం అక్రమాలకు చెక్.. ఆధార్ అనుసంధానంతో ప్రయోజనం



హైదరాబాద్,రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా పకడ్బందీగా ఏర్పాట్లను ప్రభుత్వం రూపొందించింది. సబ్సిడీ బియ్యం పక్కదారి పట్టకుండా ఆధార్ అనుసంధానంతో పాటు సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ విధానం అములు చేస్తున్నారు. కొందరు అధికారులు, రేషన్‌డీలర్లు పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు ప్రభుత్వ సర్వేల్లో తేలింది. మొత్తం సరుకులను డీలర్లు మిగులు చూపకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వాస్తవానికి ప్రతి రెవెన్యూ అధికారులు రేషన్ దుఖానాలను సందర్శించి మిగిలిన సరుకులు నిలువ ఉన్నాయో లేదో వాటిని పరిశీలించి మిగిలిన సరుకులు వచ్చే నెలకు కేటాయింపు చేయాల్సి ఉంటుంది. కానీ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో సబ్సిడీ బియ్యం పక్కదారి పడుతోంది. రూపాయి కిలో బియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి కోట్లాది నిధులను ఖర్చు చేస్తోంది. జిల్లాలో రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ విధానంతో పాటు స్టాక్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలను, ఆధార్ అనుసంధానం విధానాన్ని అమలు చేస్తే 30 శాతం వరకు రేషన్ సరుకులు ఆదా అయ్యే అవకాశముంటుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడంతో రేషన్‌కార్డులు గల లబ్ధిదారులకు ఎవరో ఒక్కరు వచ్చి వేలుముద్రలువేసి సరుకులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. గడువులోపు ఎంతమంది వినియోగదారులు దుకాణాలకు వచ్చి సరుకులను తీసుకొని వెళ్లారో రికార్డవుతుంది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com